RNI. No: TELTEL/2023/88215

# తెలంగాణ దిశ

TELANGANA DISHA TELUGU DAILY తెలుగు దినపత్రిక

| మల్కాజిగిరి | సంపుటి : 3 | సంచిక : 184 | ఎడిటర్ : మెరుగు చంద్రమోహన్ | మంగళవారం, జనవరి 13 , 2026 | పేజీలు : 8 వెల : రూ.4/- |
|---|---|---|---|---|---|
| MALKAJGIRI | VOLUME : 3 | ISSUE NO : 184 | EDITOR : MERUGU CHANDRAMOHAN | Tuesday, January, 13 , 2026 | PAGES : 8 RS : 4 /- |



## తెలంగాణ సర్కారుకు షాక్ ఇచ్చిన
# సుప్రీంకోర్టు

- పోలవరం-నల్లమల్ల సాగర్ ప్రాజెక్ట్‌పై సుప్రీం తీర్పు
- తెలంగాణ ప్రభుత్వ పిటిషన్ విచారణకు అర్హత లేదన్న సుప్రీం
- పిటిషన్ ఉపసంహరించుకున్న తెలంగాణ ప్రభుత్వం


ఢిల్లీ,: పోలవరం-నల్లమల్ల సాగర్ ప్రాజెక్ట్‌పై సుప్రీంకోర్టు సంచలన తీర్పును వెలువరించింది. ఈ ప్రాజెక్ట్‌పై తెలంగా ణ ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్ విచారణకు అర్హత లేదని సుప్రీం స్పష్టం చేసింది. తెలంగాణ తరఫున సీనియర్ లాయర్ అభిషేక్ మను సింఘ్వీ వాదనలు వినిపించారు. పోలవరం ప్రాజెక్టును నల్లమల్ల సాగర్‌తో లింక్ చేయడం వల్ల తెలంగాణకు నష్టమని, గోదావరి నీటి కేటాయింపులు ఉల్లంఘన అవుతున్నాయని కోర్టుకు ఆయన వివరించారు. వాదనలు విన్న సుప్రీంకోర్టు... ఈ పిటిషన్‌ను కొనసాగిం చలేమని, ఈ కేసుతో కర్ణాటక, మహారాష్ట్ర వంటి ఇతర రా(ష్ట్రాలు కూడా ముడిపడి ఉన్నాయని వ్యాఖ్యానించింది. అందుకే, ఇతర ప్రత్యామ్నాయ మార్గాలు (మీడియేషన్ లేదా సివిల్ సూట్) ద్వారా పరిష్కారం కోరవచ్చని సూచించింది. దీంతో, తమ పిటిషన్‌ను ఉపసంహరించు కుంటున్నామని సుప్రీంకోర్టుకు సింఘ్వీ తెలిపారు. సివిల్ సూట్ దాఖలు చేస్తామని కోర్టుకు తెలిపారు.




## పోలవరం-నల్లమల సాగర్ లింక్ ప్రాజెక్టుపై
# సుప్రీం విచారణ

- విచారణకు హాజరైన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి
- మధ్యవర్తిత్వం ద్వారా జల వివాదాలు పరిష్కరించుకోవాలి
- తెలంగాణకు సుప్రీం ధర్మాసనం సూచన
- కేటాయింపులకు మించి వాడరాదన్నదే మా అభ్యంతరం: ఉత్తమ్

న్యూఢిల్లీ : పోలవరం – నల్లమల సాగర్ లింక్ ప్రాజెక్టుపై సుప్రీంకోర్టులో సోమవారం విచారణకు వచ్చింది.. ఈ విచారణకు తెలంగాణ నీటిపారు దలశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి హాజరయ్యారు. నల్లమల సాగర్ లింక్ ప్రాజెక్టుకు వ్యతిరేకంగా సుప్రీం లో తెలంగాణ సర్కార్ రిట్ పిటీషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే ఆర్టికల్ 131 కింద సివిల్ సూట్ దాఖలు చేసుకోవాలని సీజేఐ ధర్మాసనం సూచించింది. మధ్యవర్తిత్వం ద్వారా జల వివాదాలను పరిష్కరించుకోవాలని కూడా మార్గనిర్దే శంచేసింది. కేంద్ర ప్రభుత్వం నియమించిన ఉన్నతస్థా యి కమిటీ వద్ద తెలంగాణ వాదనలు వినిపించుకోవ చ్చనీ అభిప్రాయపడింది.అయితే.. తెలంగాణ ప్రభు త్వంతో మాట్లాడి మళ్లీ తమ వాదనలు వినిపిస్తానని గత విచారణ సందర్భంగా సీనియర్ కౌన్సిల్ అభిషేక్ మను సింఘ్వీ తెలిపారు. నల్లమల సాగర్ లింక్ ప్రాజెక్టుకు ఎలాంటి అనుమతులు లేనందున ప్రాజెక్టు పనులు ఆపాలని తెలంగాణ సర్కార్‌కు తెలిపింది. ఈ నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్‌పై సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనం విచారణ చేపట్టింది. రాష్ట్రం తరఫున సీనియర్ న్యాయవాది అబిషేక్ మను సింఘ్వీ మరోసారి వాదనలు వినిపిస్తున్నారు.



## ఇక క్యూబాను టార్గెట్ చేసిన
# ట్రంప్!

- క్యూబా అనేక సంవత్సరాలుగా డబ్బు, చమురు కోసం వెనెజువెలాపై ఆధారపడిందన్న ట్రంప్
- ఇకపై క్యూబాకు చమురు గానీ, ఆర్థిక సహాయం గానీ ఉండవని వెల్లడి
- పరిస్థితి చేయి దాటిపోకముందే ఒప్పందానికి రావాలన్న ట్రంప్

వాషింగ్టన్: క్యూబా టార్గెట్‌గా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేశారు. క్యూబా అనేక సంవత్సరాలుగా డబ్బు, చమురు కోసం వెనెజువెలాపై ఆధారపడిందని పేర్కొన్నారు. ఇకపై క్యూబాకు చమురు గానీ, ఆర్థిక సహాయం గానీ ఉండవని స్పష్టం చేశారు. పరిస్థితి చేయి దాటిపోకముందే క్యూబా ఒప్పందానికి రావాలని ట్రంప్ హుకుం జారీ చేశారు. ఈ మేరకు ట్రూత్ సోషల్‌లో హెచ్చరిక పోస్టు చేశారు.



## అబద్ధపు హామీల అధికారానికి
# రెండేళ్లు

- ఎరువుల ఇవ్వలేని వాడు...ఏం ఉద్దరిస్తాడు
- గెలిచిన సర్పంచ్‌లతో కెటిఆర్ ఆత్మీయ సమ్మేళనం
- ఆనాటి వైభవం అంతా కాలగర్భంలో కలిసిందని విమర్శలు

మహబూబ్‌నగర్,తెలంగాణ దిశ : అబద్ధపు హామీలతో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండేళ్లయినా రాష్ట్రంలో ఎక్కడేసిన గొంగడి అక్కడే ఉ న్నదని బీఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. ఎరు వలే సక్కగ ఇవ్వలేనోడు..ఇక రైతులను ఏం ఉద్దరిస్తా డని సిఎం రేవంత్‌పై విరుచుకుపడ్డారు.మహబూ బ్‌నగర్, నారాయణపేట జిల్లాలో బీఆర్ఎస్ పార్టీ తరఫున గెలిచిన సర్పంచ్‌లు, వార్డు సభ్యులతో ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంలో కేటీఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా గెలిచిన సర్పంచ్‌లు, వార్డు సభ్యులకు అభినందనలు తెలియజేశారు.

హైదరాబాద్ ,జనవరి, 12 : ,తెలంగాణ దిశ : పోరాడి ఓడిన వారిని కూడా అభి నం దించారు. ఆ తర్వాత ఆయన కాంగ్రె స్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండేళ్ల యినా రాష్ట్రాన్ని ఏమాత్రం అభివృద్ధి చేయకపో వడంపై మాట్లాడారు. 'గతంలో నేను మున్సిపల్ మంత్రిగా పనిచే సిన. 2014 కంటే ముందు మహ బూబ్ నగర్ పట్టణం ఎట్లుండే ఇయ్యాల ఎట్లున్నది.. అనేది చూస్తు న్న మీ అందరికీ తెలుసు. ఒక్క మహబూబ్‌నగరే కాదు, నారాయ ణపేట, వనపర్తి, నాగర్‌కర్నూల్, గద్వాల్ ఇలా ఈ జిల్లాలో ఏ పట్టణం చూసినా ఎట్ల అభివృద్ధి చెందినయో మీరందరూ చూసిం ్రడు. ఈ పట్టణాలు 2014కు ముందు ఎట్టుండె, ఇప్పుడు ఎట్టున్నయో మీరు గమనించండి. కేసీఆర్ నాయకత్వంలో ఒక్కటి రెండు కాదు, అన్ని పట్టణాలను అభివృద్ధి చేసుకున్నం. అన్ని పల్లెలను అభివృద్ధి చేసుకున్నం' అని చెప్పారు.





## భారత్ మాకు నిజమైన
# భాగస్వామి

- నిజమైన స్నేహితుల మధ్య విభేదాలు సహజమే

న్యూఢిల్లీ, జనవరి12 : భారత్-అమెరికా మధ్య వాణిజ్య ఉద్రిక్తతల నేపథ్యంలో అమెరికా రాయబారి సెర్జియో గోర్ కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మధ్య స్నేహబంధం నిజమైనదని అన్నారు. నిజమైన స్నేహితుల మధ్య విభేదాలు సహజమేనని, వాటిని పరిష్కరించుకుని ముందుకు సాగేందుకే వారు ప్రయత్నిస్తారని వ్యాఖ్యానించారు.



## ఓటర్ల జాబితా.. డిజిటలైజేషన్ పక్రియలో
# లోపాలు

### బెంగాల్ సర్ ప్రక్రియపై మమత అభ్యంతరం

కోల్‌కతా,జనవరి12 : ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణకు సంబంధించి పశ్చిమ బెంగాల్ సీఎం మమతా బెనర్జీ మరోసారి అభ్యంతరాలు లేవనెత్తారు. ఈ పక్రియ కోసం వినియోగిస్తున్న 2002 నాటి ఓటర్ల జాబితా డిజిటలైజేషన్ పక్రియలో లోపాలు చోటుచేసు కున్నాయని ఆరోపించారు. దీంతో నిజమైన ఓటర్లు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని పేర్కొన్నారు. ఈమేరకు ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్‌కు లేఖ రాశారు. ఎస్ఐఆర్ మొదలు సీఈసీకి దీదీ లేఖ రాయడం ఇది ఐదోసారి. కృత్రిమ మేధ ఆధారంగా 2002 నాటి ఓటర్ల జాబితా డిజిటలైజేషన్ చేపట్టారు. అయితే, ఈ పక్రియ సందర్భంగా ఓటర్ల వివరాల్లో తీవ్ర తప్పిదాలు చోటుచేసుకున్నాయి. ఇది కాస్తా పెద్దఎత్తున డేటా మిస్‌మ్యాచ్‌కు దారితీసింది.



## విజయవాడ హైవేపై
# భారీగా ట్రాఫిక్

నల్గొండ,తెలంగాణ దిశ : హైదరాబాద్ నుండి ఏపీకి వెళ్లే ప్రయాణికులతో సంక్రాంతి పండుగ వేళ హైదరాబాద్- విజయవాడ జాతీయ రహదారి జనసంద్రంగా మారింది. పంతంగి టోల్‌ప్లాజా వద్ద ఆదివారం తెల్లవారుజాము నుంచే వాహనాల రద్దీ ఒక్కసారిగా పెరిగింది. ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని, వాహనాలు వేగంగా ముందుకు సాగేలా అధికారులు అదనపు టోల్ బూత్‌లను అందుబాటులోకి తెచ్చారు.శనివారం సాయంత్రం నుంచి ఆదివారం ఉదయం వరకు సుమారు 70 వేల వాహనాలు ఏపీ వైపు వెళ్లాయని పంతంగి టోల్ ప్లాజా సిబ్బంది తెలిపారు. ఆదివారం కావడతో నేడు రద్దీ మరింత పెరిగే అవకాశం ఉండటంతో టోల్ వద్ద అందుకు తగినట్లుగా ఏర్పాట్లు చేశారు. కానీ వాహనాలు ఒకేసారి వేల సంఖ్యలో వస్తుండటంతో టోల్ ప్లాజాల వద్ద వాహనదారులకు చిక్కులు తప్పడం లేదు ప్రయాణికులకు అసౌకర్యం కలగకుండా అధికారులు పటిష్టమైన చర్యలు చేపట్టారు. ఫాస్టాగ్ స్కాన్ వేగంగా జరిగేలా సాంకేతిక ఏర్పాట్లు చేయడంతో పాటు, పంతంగి, కొర్లపహాడ్, చిల్లకల్లు టోల్‌ప్లాజాల వద్ద అత్యవసర సేవల కోసం అంబులెన్స్, క్రేన్, పెట్రోలింగ్ వాహనాలను సిద్ధంగా ఉంచారు. ఏపీలోని నందిగామ వై-జంక్షన్ వద్ద రోడ్డు విస్తరణ పనులు జరుగుతుండటంతో వాహనాలు నెమ్మదిగా సాగుతున్నాయి. దీనివల్ల ఆ ప్రాంతంలో స్వల్పంగా ట్రాఫిక్ జామ్ ఏర్పడి ప్రయాణికులు కొంత ఇబ్బంది పడుతున్నారు.



## ప్రజాస్వామ్యంలో మీడియాకు
# కీలకపాత్ర


-రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు
-ఎలక్ట్రానిక్ మీడియా డివిజన్ ప్రెస్ క్లబ్‌ను ప్రారంభించిన మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు

మంథని,తెలంగాణ దిశ : జనవరి 12: ప్రజాస్వామ్యంలో మీడియాకు కీలకపాత్ర ఉందని, ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంలో ఎల(క్ట్రానిక్ మీడియా విశేషంగా కృషి చేస్తోందని ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు.మంథని పట్టణ కేంద్రంలో ఎల(క్టాన్ మీడియా డివిజన్ ప్రెస్ క్లబ్ ను సోమవారం ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ మీడియా స్వేచ్ఛను ప్రభుత్వం ఎల్లప్పుడూ గౌరవిస్తుందని, జర్నలిస్టుల సంక్షేమానికి తమ వంతు సహకారం అందిస్తామని మంత్రి శ్రీధర్ బాబు హామీ ఇచ్చారు.

# దేశ కీర్తి పతాకను విశ్వవ్యాప్తం చేసిన శ్రీ స్వామి వివేకానంద

### - ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే ఎన్ విఎస్ఎస్ ప్రభాకర్





**కుషాయిగూడ, జనవరి 12, (తెలంగాణ దిశ)** :బిజెపి కుషాయిగూడ డివిజన్ అధ్యక్షులు చల్లా ప్రభాకర్ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతి కార్యక్రమాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కుషాయిగూడ లోని స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిధిగా ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రభాకర్ మాట్లాడుతూ స్వామి వివేకానంద యువతకు ఆదర్శప్రాయమైన మహనీయుడు అని అన్నారు. దేశ భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉందని, వారు శక్తివంతంగా, నైతిక విలువలతో, దేశభక్తితో ముందుకు సాగాలని వివేకానంద సందేశం ఇస్తుందని పేర్కొన్నారు. భారతదేశాన్ని ప్రపంచంలో అగ్రగామిగా నిలపాలంటే యువత కష్టపడి పనిచేయాలని ఆయన సూచించారు. విద్య, క్రమశిక్షణ, సేవా భావంతో సమాజానికి దోహదపడాలని ఆయన అన్నారు. స్వామి వివేకానంద బోధనలు నేటి తరానికి కూడా ఎంతో అవసరమని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కె. సురేందర్ గౌడ్, డి. నాదం, ఉప్పల్ అసెంబ్లీ మీడియా కన్వీనర్ తాళ్ల ఆనంద్ గౌడ్, ఆర్. వెంకటేశ్వర్లు, బిజెపి డివిజన్ ప్రధాన కార్యదర్శి పవన్ కుమార్, లక్ష్మి నారాయణ, అశోక్, గణేష్ గౌడ్, బ్రాహ్మచారి, దయానంద్,బోల శ్రీనివాస్, అశోక్, వెంకటేష్ యాదవ్, హరినాయక్ సహదేవ్ గౌడ్ , శ్రీకాంత్, భరత్, శ్రీశైలం, విద్యాసాగర్, రత్నపురం వెంకటేష్, వి. రాంబాబు, బండారి అనిల్, కిరణ్ మహిళా నాయకురాలు చంద్రకళ, కళావతి, తదితరులు పాల్గొన్నారు.

# స్కూల్ గేమ్స్ జాతీయ పోటీలలో సహస్రకు కాంస్య పతకం

### - తెలంగాణకు గర్వకారణం....,
### ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి






**ఏఎస్ రావునగర్, జనవరి 12, (తెలంగాణ దిశ)** :మధ్యప్రదేశ్ ఇండోర్‌లో డిసెంబర్ 14 నుంచి 18 వరకు నిర్వహించిన స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా జాతీయ స్థాయి పోటీలలో డాక్టర్ ఏఎస్ రావు నగర్ డివిజన్ కు చెందిన సాహస్ర మంత్రి అండర్ 14 బాలికల 36 కేజీల బరువు విభాగంలో కాంస్య పతకం సాధించి రాష్ట్రానికి గర్వకారణంగా నిలిచారు. అండర్ 14 బాలికల విభాగంలో తెలంగాణ రాష్ట్రం నుంచి సాధించిన ఏకైక పతకం ఇదే కావడం విశేషం. జాతీయ స్థాయిలో మూడవ స్థానం సాధించిన సాహస్ర ప్రతిభను పలువురు ప్రశంసించారు. ఈ సందర్భంగా విజేత సాహస్ర మంత్రితో పాటు ఆమె తల్లిదండ్రులు, కోచ్‌లను అభినందిస్తూ ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సైనిక్ పురిలోని ఎమ్మెల్యే నివాసంలో ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సాహస్రను ఘనంగా సన్మానించారు. భవిష్యత్తులో అంతర్జాతీయ స్థాయిలో కూడా మంచి విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. సాహస్ర సాధించిన ఈ విజయం తెలంగాణ యువ క్రీడాకారులకు ఆదర్శంగా నిలుస్తుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు, సత్యనారాయణ (నాగు), సీతారాం రెడ్డి, సుబ్బారావు, సురేష్, కోచ్ శివ సాహస్ర తల్లితండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# త్రికరణ శుద్ధిగా విద్యను అభ్యసిస్తే విజయం సిద్ధిస్తుంది

### - సెరినిటీలో ఘనంగా శ్రీ స్వామి వివేకనంద జయంతి వేడుకలు
### - ఆకట్టుకున్న రంగవల్లుల పోటీలు







**నాగారం, జనవరి 12, (తెలంగాణ దిశ)** :ప్రపంచాన్ని మార్చగలిగే అత్యంత శక్తివంతమైన ఆయుధం విద్యను త్రికరణ శుద్ధిగా నేర్చుకొని, సాధన చేసినపుడు మాత్రమే విజయం సిద్ధిస్తుందని నాగారం, రాంపల్లి సెరినిటి పాఠశాలల వ్యవస్థాపకులు నోముల వసంత తెలిపారు. సోమవారం నాగారం సెరినిటి పాఠశాల ఆవరణలో శ్రీ స్వామి వివేకానంద జయంతి ఉత్సవాలతో పాటు సంక్రాంతి సందర్భంగా రంగవల్లుల పోటీలు ఘనంగా నిర్వహించారు. విజయం సాధించిన వారికి బహుమతులు అందజేశారు. సంక్రాంతి దేశంలో రకరకాల పేర్లతో జరుపుకుంటారని, రంగవల్లులు మన సంస్కృతి, సాంప్రదాయాలను ప్రతి బింబిస్తాయని, వాటిని బావితరాలకు అందించటం కోసమే ప్రతి సంవత్సరం సెరినిటి పాఠశాలలో ముగ్గుల పోటీలను నిర్వహిసున్నామని పాఠశాల కరస్పాండంట్ నోముల జంగిరెడ్డి తెలిపారు. అత్యంత కోలాహలంగా, ఆనందోత్సాహాలతో తల్లి దండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# సోనియా గాంధీ నగర్ ఫేస్ త్రీ లో ఆకట్టుకున్న ముగ్గుల పోటీలు





**కుషాయిగూడ, జనవరి 12, (తెలంగాణ దిశ)** :సంక్రాంతి పండుగను పురస్కరించుకొని చర్లపల్లి డివిజన్ పరిధిలోని సోనియా గాంధీ నగర్ ఫేస్ 3 లో సోమవారం ముగ్గుల పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ మహిళల్లోని సృజనాత్మకతను వెలికితీసే ఇటువంటి కార్యక్రమాలు సమాజానికి సానుకూల సందేశం ఇస్తాయని పేర్కొన్నారు. సంప్రదాయ కళలకు ప్రోత్సాహం అందిస్తూ మహిళలకు వేదిక కల్పిస్తున్న నిర్వాహకులను ఆయన అభినందించారు. ఈ రంగోలి పోటీల్లో అనేక మంది మహిళలు ఉత్సాహంగా పాల్గొని రంగురంగుల రంగోలీలతో ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా విజేతలకు నగదు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ చర్లపల్లి డివిజన్ అధ్యక్షుడు మహేష్ గౌడ్, సోనియాగాంధీ నగర్ గౌరవ అధ్యక్షులు కొండ సత్యనారాయణ, నారగోని పరశురాం, పతే రాజరత్నం అధ్యక్షులు నల్లోల కనకయ్య కార్యదర్శి మాదాసు చందు కోశాధికారి చరక వెంకటేష్ ఉప అధ్యక్షులు ఆకుల సంతోష్ సంయుక్త కార్యదర్శి వి. లక్ష్మణ్, నాయకులు స్థానిక నాయకులు సప్పిడి శ్రీనివాస్ రెడ్డి, బొడిగే రాజు గౌడ్, కనకరజ్ గౌడ్, జై కృష్ణ, నర్సింహ, రాఘవ్ రెడ్డి, మహిపాల్ రెడ్డి, కనకయ్య, వేణుగోపాల్ రెడ్డి, కడియాల బాబు, అనిల్, శ్రీశైలం, ప్రసాద్ రెడ్డి, సంపత్, శేఖర్, బాలాజీ, మహేందర్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# దుకాణ యాజమానులే తప్పనిసరిగా డస్ట్ బిన్లను ఏర్పాటు చేసుకోవాలి

### - జోనల్ కమిషనర్ బోర్కడే హేమంత్ సహదేవరావు



**శేరిలింగంపల్లి, జనవరి 12, (తెలంగాణ దిశ) :** ప్రతి షాపుతో పాటు కమర్షియల్ ఏరియాలలో ఈ నెల 15 తేదీ లాగా దుకాణాల సముదాయాల వద్ద డస్ట్ బిన్లను యాజమానులే ఏర్పాటు చేసుకోవాలని శేరిలింగంపల్లి జోనల్ కమీషనర్ బోర్కడే హేమంత్ సహదేవరావు సూచించారు. లేనిపక్షంలో పెనాల్టీ పడుతుందనే విషయాన్ని ప్రతి దుకాణదారులకు తెలియచేయాలని అధికారులను ఆదేశించారు. సోమవారం శేరిలింగంపలి జోన్ సమావేశ మందిరంలో శానిటేషన్ పై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జోనల్ కమిషనర్ హేమంత్ మాట్లాడుతూ ప్రధాన రహదారులతో పాటు కాలనీలలో అంతర్గత రహదారులు సైతం పరిశుభ్రతకు నెలవుగా నిలవాలని పేర్కొన్నారు. ముక్కు మూసుకోవాల్సిన పరిస్థితుల నుంచి ముక్కున వేలేసుకునేంత శుభ్రంగా, అందంగా రహదారులను తీర్చిదిద్దాలని ఆదేశించారు. ఇందుకు క్షేత్రస్థాయిలో చేపట్టే పారిశుద్ధ్య చర్యలే అత్యంత ప్రధానమన్నారు. శేరిలింగంపల్లి జోన్ పరిధిలో ప్రధానంగా పరిశుభ్రత చర్యలను ఏలా చేయాలో సూచించారు. ఐటీ పరిశ్రమలకు శేరిలింగంపల్లి జోన్ వేదికగా ఉన్నందున ఆ స్థాయిలోనే రహదారుల నిర్వహణ జరగాలన్నారు. క్షేత్రస్థాయి సిబ్బంది చేపట్టే చర్యలే ఇందుకు ప్రధానమన్నారు. స్వీపింగ్ అనంతరం వెంటనే చెత్త కుప్పలుతొలగించాలని సూచించారు. ఫ్లై ఓవర్‌లపై మట్టి, ఇసుక ఇతరవ్యర్థాలు లేకుండా పరిశుభ్రంగా తీర్చిదిద్దాలని జడ్ సీ ఆదేశించారు. డీసీ స్థాయి నుంచి కింది స్థాయి వరకు అధికారులు క్షేత్ర స్థాయిలో పారిశుద్ధ్య పనులను పకడ్బందీగా పర్యవేక్షణ చేయాలన్నారు. లోటు పాట్లను సవరించుకుంటూ చక్కని పరిసరాలు నెలకొనేలా చూడాలన్నారు. ఈ సమావేశంలో డిప్యూటీ కమిషనర్ల ప్రశాంతి, శశిరేఖ, సురేష్, కృష్ణ, ప్రదీప్ ఆల్ డీఈ, ఎస్ డబ్ల్యూఎస్ఎఫ్, ఎస్ఆర్ఎఫ్, ఎస్ఎఫ్ఏఎస్ తో పాటు రాంకీ సిబ్బంది పాల్గొన్నారు.

# వివేకానంద జీవితం భారతదేశానికి ఆదర్శం కావాలి.. ఆకుల సతీష్



**కుత్బుల్లాపూర్, జనవరి 12, (తెలంగాణ దిశ)** :ప్రగతి నగర్ మోర్ సూపర్ మార్కెట్ సర్కిల్ లో శ్రీ స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాలవేసి స్మరించుకన్నారు. ఈ సందర్భంగా ఆకుల సతీష్ మాట్లాడుతూ స్వామి వివేకానంద జీవితం యువతకి స్ఫూర్తిదాయకమని అన్నారు. సనాతన హిందూ ధర్మం గొప్పతనం ప్రపంచానికి చాటి చెప్పిన గొప్ప వ్యక్తి అని అన్నారు. ముఖ్యంగా యువత దేశ అభివృద్ధిలో ప్రధాన పాత్ర పోషిస్తారు కాబట్టి యువతలో ఉండాల్సిన లక్షణాలు, యువతను స్ఫూర్తిదాయకమైన ఉపన్యాసాలు రచనల ద్వారా వివేకానందుని జీవితం ఆదర్శప్రాయమన్నారు. అందుకే భారతదేశం వివేకానందుని జయంతి జనవరి 12ను యువజన దినోత్సవంగా దేశవ్యాప్తంగా జరుపుకోవడం అభినందనీయమన్నారు. యువత యొక్క గొప్పతనం, నీతి, నిజాయితీ ప్రవర్తన, దేశం కోసం పనిచేయాలని స్ఫూర్తిదాయకమైన ప్రేరణే కాకుండా, అమెరికా చికాగో ఉపన్యాసం ద్వారా భారతదేశం యొక్క హిందూ ధర్మం గొప్పతనాన్ని చాటి చెప్పిన వివేకానంద్ భారత దేశ ప్రజలందరూ ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. ప్రస్తుతం యువత పెడదారిన పట్టకుండా ఉండాలంటే వివేకానందుని బోధనలను రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు ప్రచారం చేయాలని పేర్కొన్నారు. ప్రగతి నగర్ మోర్ సూపర్ మార్కెట్ సెంటర్ లో త్వరలో స్వామి వివేకానంద విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో అమలేశ్వరి, అరుణ్ రావు, ఎల్లస్వామి, మురళి, కృష్ణ, పండు తదితరులు పాల్గొన్నారు.

# గృహ జ్యోతి ఉచిత విద్యుత్ పథకం లబ్దిదారులకు శుభాకాంక్షలు

### - చీఫ్ ఇంజనీర్ ప్రాజెక్టు కార్పొరేట్ ఆఫీస్ సీఈ ప్రతిమ షో






**కుషాయిగూడ, జనవరి 12, (తెలంగాణ దిశ)** :ప్రజా పాలనలో భాగంగా గృహజ్యోతి ఉచిత విద్యుత్ పథకం లబ్ధిదారులకు చీఫ్ ఇంజనీర్ ప్రాజెక్టు కార్పొరేట్ ఆఫీస్ సిఇ ప్రతిమ షో శుభాకాంక్షలు తెలిపారు. సైనిక్ పురి సబ్ డివిజన్ కుషాయిగూడలో గృహ జ్యోతి పథకం లబ్ధిదారులకు ఇంటింటికి ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క సంక్రాంతి శుభాకాంక్షలు తెలుపుతూ పంపిన సందేశాల ప్రతులను పంపిణీ చేశారు. కాలనీ కమిటీల సమాఖ్య సిసిఎస్ అధ్యక్షులు ఎంపల్లి పద్మా రెడ్డి ఇతర ప్రతినిధులతో కలిసి కుషాయిగూడ విద్యుత్ ఏడిఈ ప్రభాకర్ రెడ్డి, ఏఈ రామకృష్ణ సిబ్బంది ఇంటింటికి తిరుగుతూ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రతిమ షో మాట్లాడుతూ గృహజ్యోతి ఉచిత విద్యుత్ పథకం ఫలాల లబ్ది పొందుతున్న కుటుంబాలకు తెలంగాణ ప్రభుత్వం ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క తెలిపిన శుభాకాంక్షలు సంతోషాల నడుమ మేము మా సిబ్బంది ఇంటింటికి చేరవేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కుషాయిగూడ సంక్షేమ సంఘం ప్రతినిధులు స్థానిక కుటుంబాలు మహిళలు పాల్గొన్నారు.

# ఆదర్శవంతమైన కాలనీలుగా తీర్చిదిద్దడమే ప్రథమ లక్ష్యం

### - కొండాపూర్ కార్పొరేటర్ హమీద్ పటేల్



**శేరిలింగంపల్లి, జనవరి 12,(తెలంగాణ దిశ) :** కొండాపూర్ డివిజన్ పరిధిలోని పలు కాలనీలలో కోటి తొంబై ఒక లక్ష యాభై వేల రూపాయల అంచనా వ్యయంతో నూతనంగా చేపట్టబోయే భూగర్భ డ్రైనేజీ పైప్ లైన్ నిర్మాణ పనులకు పీఏసీ చైర్మన్ ఆరికపూడి గాంధీతో కలిసి కొండాపూర్ డివిజన్ కార్పొరేటర్ హమీద్ పటేల్ శంకుస్థాపన చేశారు. శ్రీరామ్ నగర్ కాలనీ ఎ బ్లాక్ లో రూ. 42 లక్షల అంచనా వ్యయం, ప్రేమ్ నగర్ ఎ, బ్లాక్ కాలనీలో రూ. 42 లక్షలు, ప్రేమ్ నగర్ బి బ్లాక్ కాలనీలో రూ. 37.50 లక్షలు, కావూరి హిల్స్ కాలనీలో రూ. 35 లక్షలు, మాదాపూర్ విలేజ్ లో రూ. 35 లక్షల అంచనా వ్యయంతో చేపట్టబోయే భూగర్భ డ్రైనేజి నిర్మాణం పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో జలమండలి జనరల్ మేనేజర్ ఆర్ కృష్ణ, డీజిఎం శరత్ రెడ్డి, మేనేజర్ సందీప్, విక్రమ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రగతినగర్ లో ఘనంగా శ్రీ స్వామి వివేకానంద జయంతి వేడుకలు



**కుత్బుల్లాపూర్, జనవరి 12, (తెలంగాణ దిశ)** :ప్రగతి నగర్ లో శ్రీ స్వామి వివేకానంద జయంతి వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పలువురు ప్రముఖులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ 1893 లోనే ప్రపంచ మత సమ్మేళనంలో భారత దేశం సనాతన హైందవ ధర్మం గురించి చేసిన ప్రసంగం ప్రపంచ దేశాలను నివ్వర పరిచిందన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎమ్ఆర్ఎస్ రాజు, మాజీ ఎన్ఎమ్ సీ కార్పోరేటర్ విజయలక్ష్మి సుబ్బారావు, ప్రొఫెసర్ చంద్రమౌళి, రచ్చ చక్రధర్, లక్ష్మీ రామారావు, రామ నారాయణ, పి. శివకుమార్, అశోక్ మైలారం, రామ కిశోర్, కిషన్, ఈశ్వర్, కొండమ నాయుడు, అంజి తదితరులు పాల్గొన్నారు.

# సంపాదకీయం

## పారిశ్రామిక తిరోగతి..!

గత నాలుగేళ్ళలో ఎన్నడూ లేని విధంగా ఈ ఏడాది పారిశ్రామిక ఉత్పత్తిలో తగ్గుదల నమోదు కావటం భారత ఆర్థిక వ్యవస్థకు ఒక ప్రమాద ఘంటిక. సామాన్య ప్రజల కొనుగోలు శక్తి నానాటికీ తగ్గుతున్న దాని పర్యవసానమే ఈ పరిస్థితి! భారత ఆర్థిక వ్యవస్థ అద్భుతంగా పురోగమిస్తున్నదని గత కొంతకాలంగా ఢంకా భజాయి స్తున్న మోడీ సర్కారు పనితీరుకు ఇది అక్షరాలా ప్రతిక ల నివేదిక. ప్రజల ఆర్థిక స్థితి రోజురోజుక దిగజారుతున్నదని, గత్యంతరం లేని పరిస్థితుల్లో- ప్రజలు తమ రోజువారీ జీవన వ్యయాన్ని క డా తగ్గించుకుంటున్నారని కేంద్ర గణాంకాల శాఖ విడుదల చేసిన పారి శ్రామిక ఉత్పత్తి సూచి (ఐఐపి) తేటతెల్లం చేస్తోంది. గడిచిన ఆర్థిక సంవత్సరం ప్రధాన పారిశ్రామిక రంగాలన్నీ ఉత్పత్తిలో గణనీయంగా తగ్గుదలను నమోదు చేశాయి. కోవిడ్ ఉత్పాతం తరువాత ఇంత తక్కువ వృద్ధి రేటు నమోదు కావడం ఇదే మొదటిసారి. 2021 - 22లో 11.4 శాతంగా నమోదైన వృద్ధి రేటు ఈ ఏడాది 4 శాతానికే పరిమితం అయింది. 2023 %-% 24 ఆర్థిక సంవత్సరంతో పోల్చి చూసినా ఇది 1.9 శాతం తక్కువగా ఉంది. మేకిన్ ఇండియా పేరిట కేంద్ర ప్రభుత్వం హడావిడి చేస్తున్నప్పటికీ- అంకెల్లో వ్యక్తమవుతున్న వాస్తవ దృశ్యం ఇదీ! ప్రజల ఆదాయాన్ని పెంచే చర్యలు చేపట్టకుండా పాలకులు ఎన్ని ప్రగల్భాలు పలికినా ఫలితం ఉ ండదు అనటానికి ఐఐపి నివేదిక నిదర్శనం. మోడీ ప్రభుత్వం కార్పొరేటు అనుక ల విధానాలను నెత్తిన వేసుకొని, ప్రైవేటీకరణను పెద్దఎత్తున ప్రోత్సహిస్తోంది. అంబానీ, అదానీ తదితరులకు లాభాలను దోచిపెట్టేలా పనిగట్టుకొని ప్రభుత్వరంగ సంస్థలను దెబ్బ తీస్తోంది. ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని దేశ యువతకు ఆశ కల్పించి, గద్దెనెక్కాక ఆ మాటనే పూర్తిగా మర్చిపోయింది. ప్రజలు దానిని గుర్తు చేస్తుంటే- జీవన ప్రమాణాల మెరుగుదలకు ఏవిధంగానూ దోహదపడని ఉన్మాదం, ఉద్రేకాల వైపు యువతీ యువకులను మళ్లిస్తోంది. ఉదార ఆర్థిక విధానాల్లో భాగంగా శాశ్వత నియామకాలకు స్వస్తి చెప్పి, అన్నింటా కాంట్రాక్టు, ఔట్ సోర్సింగు పద్ధతుల్లోనే ఉద్యోగులను నియమిస్తోంది. ఆఖరికి దేశభద్రతకు అత్యంత కీలకమైన రక్షణరంగంలోనూ లక్షలాది పోస్టులూ ఖాళీగా ఉన్నా- అగ్నివీర్ పేరిట తాత్కాలిక నియామకాలతోనే కాలయాపన చేస్తోంది. గ్రామీణ ప్రజలకు కాస్త ఆదాయాన్ని గ్యారంటీ చేసే ఉపాధి హామీ చట్టాన్ని ఏటేటా నిధులు తగ్గించటం ద్వారా నిర్వీర్యం చేస్తూ వస్తోంది. గ్రామీణ భారతానికి వెన్నెముకలా ఉన్న వ్యవసాయరంగం రాయితీల తగ్గింపు, అరకొర మద్దతు ధరతో నానాటికీ కుదేలవుతోంది. సాఫ్ట్‌వేర్ మొదలుకొని ప్రతి ప్రైవేటు, కార్పొరేటు రంగంలోనూ ఉద్యోగులపై పనిభారం పెంచటం, నిజవేతనాలు తగ్గించటం కొన్నేళ్లుగా సాగుతోంది. వీటన్నింటి పర్యవసానంగా ప్రజల ఆదాయాలు తగ్గి, కొనుగోలు శక్తి క్షీణించిపోతోంది. ఆహారం, బట్టలు తదితర రోజువారీ వినియోగ వస్తువులపై ప్రజల ఖర్చు గతేడాదితో పోలిస్తే 4.7 శాతం తగ్గినట్టు కన్జూమర్ నాన్ డ్యూరబుల్ పద్దు స్పష్టం చేస్తోంది. రోజువారీ అవసరాలను తీర్చుకోలేని స్థితిలో ప్రజలున్నారని చెప్పటానికి ఇది సూచిక. వాహనాలు, గృహోపకరణాలు వంటి వినిమయ వస్తువుల ఉత్పత్తి క డా మందగించింది. నెలవారీ చెల్లింపుల (ఇఎంఐ) పద్ధతిని కంపెనీలు ప్రోత్సహిస్తున్నాయి కాబట్టే- ఈ రంగంలో ఈపాటి కొనుగోళ్ళు అయినా జరుగుతున్నాయి. ఆర్థికమాంద్యం ఆవరిస్తున్న పరిస్థితుల్లో రానున్న కాలంలో పారిశ్రామిక ఉత్పత్తి మరింత క్షీణించే ప్రమాదముందని ఆర్థికవేత్తల హెచ్చరిక. అమెరికా విధిస్తున్న పన్నుల భారం క డా మన ఎగుమతులపై తీవ్రంగా ఉంటుంది. ఆక్వా తదితర రంగాలపై ఆ ప్రభావం ఇప్పటికే పడింది. ఈ నేపథ్యంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అభివృద్ధి గురించి కబుర్లతోనే కాలక్షేపం చేయకుండా- క్షేత్రస్థాయిలో ఉన్న వాస్తవాలకు అనుగుణంగా వ్యవహరించాలి. ప్రజల నిజ వేతనాలను పెంచే ముమ్మర చర్యలు చేపట్టాలి. పైకి ఆడంబరంగా కనిపించే ఉదార ఆర్థిక విధానాలు కార్పొరేట్లకు లాభాలు కురిపించి, సామాన్యులకు అంతకుమించిన కష్టనష్టాలను చవి చూపిస్తాయన్న వాస్తవం ఇప్ప టికే ఆచరణలో తేలిపోయింది. వ్యవసాయ రంగాన్ని, ప్రభుత్వరంగాన్ని బలోపేతం చేయడం ద్వారా ప్రజల కొనుగోలుశక్తిని పెంచాలి. తద్వారా పారిశ్రామిక, ఆర్థిక రంగాలను మెరుగుపరచాలి.

# నాగార్జున నగర్ కాలనీ అభివృద్ధికి సహకరించాలి

### - కాలనీ క్యాలెండర్ ఆవిష్కరణ



**కాప్రా, జనవరి 12, (తెలంగాణ దిశ)** :కుషాయిగూడ నాగార్జున నగర్ కాలనీ అభివృద్ధికి సహకరించాలని కోరుతూ కాలనీ అసోసియేషన్ సభ్యులు సోమవారం మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ కు సమర్పించిన వినతిపత్రంలో కోరారు.కాలనీ అధ్యక్షుడు యావపురం రవి ఆధ్వర్యంలో సోమవారం శామీర్ పేటలోని ఎంపీ నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నాగార్జున నగర్ కాలనీలో 1.5 కిలో మీటర్ల మేర అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ, రెండు కిలో మీటర్ల సీసీ రోడ్డు పునర్నిర్మాణానికి సహకరించాలని కోరుతూ ఎంపీకి వినతిపత్రం అందజేశారు. అదే విధంగా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. నాగార్జున నగర్ కాలనీ ఆధ్వర్యంలో రూపొందించిన 2026 సంవత్సర క్యాలెండర్‌ను ఎంపీ ఈటెలకు అందించారు. ఇందుకు సానుకూలంగా స్పందించిన ఎంపీ కాలనీలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులకు పూర్తి స్థాయిలో సహకరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాలనీ ప్రధాన కార్యదర్శి మొగిలి కరుణాకర్ రెడ్డి, కోశాధికారి బొల్లంపల్లి శ్రీకాంత్ రెడ్డి, సహాయ కోశాధికారి సాయి వివేక్, సంయుక్త కార్యదర్శి మేడిపల్లి శ్రీశైలం, ఎస్. నాగరాజు గౌడ్, కార్యనిర్వహణ కార్యదర్శి ఎండి. జహంగీర్ పాష తదితరులు పాల్గొన్నారు.

# గృహజ్యోతి పథకం ద్వారా పేదలకు విద్యుత్ బిల్లుల నుంచి ఉపశమనం

### - కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ కోలన్ హన్మంత్ రెడ్డి





**కుత్బుల్లాపూర్, జనవరి 12, (తెలంగాణ దిశ)** :ప్రజా పాలనలో భాగంగా గృహజ్యోతి ఉచిత విద్యుత్ పథకం లబ్ధిదారులకు ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క సంక్రాంతి శుభాకాంక్షలు తెలుపుతూ పంపిన సందేశాల ప్రతులను సోమవారం బాచుపల్లిలో ఇంటింటికి పంపిణీ చేశారు. ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గృహ వినియోగదారులకు నెలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ పథకాన్ని విజయవంతంగా అమలు చేస్తుందని కాంగ్రెస్ పార్టీ కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఇంచార్జీ కోలన్ హన్మంత్ రెడ్డి అన్నారు. ప్రజా ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అక్షరాలా అమలు చేస్తూ పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఆర్థిక భారం తగ్గిస్తుందని అన్నారు. గృహ జ్యోతి పథకం ద్వారా రాష్ట్రంలోని అనేక కుటుంబాలకు విద్యుత్ బిల్లుల నుంచి ఉపశమనం లభిస్తున్నదని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నిజాంపేట్ సర్కిల్ అధ్యక్షులు కోలన్ శ్రీనివాస్ రెడ్డి, కోలన్ వీరేందర్ రెడ్డి, కోలన్ రాజశేఖర్ రెడ్డి, ఆలేటి శ్రీనివాస్ రావు, రాజిరెడ్డి, రాంచందర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ నగర్ లో ఘనంగా శ్రీ స్వామి వివేకానంద జయంతి వేడుకలు

### - ఘనంగా నివాళులు అర్పించిన నెమలి అనిల్ కుమార్





**మల్లాపూర్, జనవరి 12, (తెలంగాణ దిశ)** :భారత దేశ ఔన్నత్యాన్ని ప్రపంచ దశదిశలా చాటిన మహోన్నత వ్యక్తి,యువతకు స్ఫూర్తి ప్రధాత స్వామి వివేకానంద 163వ జయంతి వేడుకలు సోమవారం మల్లాపూర్ డివిజన్ ఎన్టీఆర్ నగర్ లో ఘనంగా నిర్వహించారు. మల్లాపూర్ డివిజన్ యూత్ కాంగ్రెస్ నాయకులు శివ ముదిరాజ్ ఆధ్వర్యంలో నిర్వహించిన జయంతి వేడుకలకు గ్రేటర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు నెమలి అనిల్ కుమార్ ముఖ్య అతిధిగా విచ్చేసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నెమలి అనిల్ కుమార్ మాట్లాడుతూ యువతకు స్ఫూర్తి ప్రదాత, దేశ ప్రతిష్టను విశ్వ వ్యాపితం చేసిన చైతన్య మూర్తి స్వామి వివేకానంద అని ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. అదే విధంగా మల్లాపూర్ లోని యువతకు, ప్రజలకు జాతీయ యువజన దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మల్లాపూర్ డివిజన్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు కోయలకొండ రాజేష్, హెచ్. మహేష్ నాయక్, నిక్కీ గౌడ్, టిల్లు ముదిరాజ్, మల్లి యాదవ్, దాసరి సాయి, కాలనీ వాసులు రవీంద్ర, అంజి, యోగి, ఆరిఫ్, వినోద్ గౌడ్, మంజుల, శారదా, భారతి, తాజ్, రాజేష్, హరి, మల్లేష్, శివ, భాను, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# గృహజ్యోతి పథకంతో లబ్దిదారుల హర్షం : నెమలి అనిల్ కుమార్

### - 200 యూనిట్ల ఉచిత విద్యుత్ పథకం

### -- లేఖల పంపిణీ





**మల్లాపూర్, జనవరి 12, (తెలంగాణ దిశ)** :ప్రజా పాలనలో భాగంగా గృహజ్యోతి ఉచిత విద్యుత్ పథకం లబ్ధిదారులకు ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క సంక్రాంతి శుభాకాంక్షలు తెలుపుతూ పంపిన సందేశాల ప్రతులను సోమవారం మల్లాపూర్ లో ఇంటింటికి పంపిణీ చేశారు. ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గృహ వినియోగదారులకు నెలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ పథకాన్ని విజయవంతంగా అమలు చేస్తుందని కాంగ్రెస్ పార్టీ గ్రేటర్ హైదరాబాద్ నాయకులు నెమలి అనిల్ కుమార్ అన్నారు. ఈ పథకం అమలులో భాగంగా కాంగ్రెస్ ఉప్పల్ నియోజకవర్గ ఇంచార్జీ మందుముల పరమేశ్వర్ రెడ్డి మార్గదర్శకత్వంలో మల్లాపూర్ డివిజన్ లో జీరో బిల్ పొందుతున్న లబ్ధిదారులకు లేఖలను పంపిణీ చేశారు. ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ మేరకు ఈ పథకం అమలవడంతో పేద, మధ్యతరగతి కుటుంబాలపై విద్యుత్ ఖర్చు భారం గణనీయంగా తగ్గిందని ఈ సందర్భంగా మల్లాపూర్ ప్రజానీకం హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డిఈ సుబ్బారావు, ఏడిఈ దశరథ, ఏ ఈ విజయ, అధ్యక్షులు కప్పర సాయి, కోయగూర బాలరాజ్ గౌడ్, ముజీబ్, వి. శ్రీనివాస్, పర్వతాలు, డి. సాయి, విద్యుత్ లైన్ మెన్లు తదితరులు పాల్గొన్నారు.

# రెవెన్యూ సదస్సులలో స్వీకరించిన దరఖాస్తులను పరిష్కరించాలి

### - జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి





**కుత్బుల్లాపూర్, జనవరి 12, (తెలంగాణ దిశ)** :భూ భారతి, రెవెన్యూ సదస్సులలో స్వీకరించిన దరఖాస్తులను త్వరితగతిన పరిశీలించి దరఖాస్తుదారుల సమస్యలను పరిష్కరించాలని దుండిగల్ తహసీల్దార్ రాజేశ్వర్ రెడ్డిని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి ఆదేశించారు. సోమవారం ఆయన దుండిగల్ తహసీల్దార్ కార్యాలయాన్ని తనిఖీ చేసారు.

ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ భూభారతి, రెవెన్యూ సదస్సులలో స్వీకరించిన దరఖాస్తుల పురోగతిని పరిశీలించారు. పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను త్వరితగతిన పరిశీలించి దరఖాస్తుదారుల సమస్యలను పరిష్కరించాలని తహసీల్దార్ రాజేశ్వర్ రెడ్డికి సూచించారు. అదే విధంగా అదనపు కలెక్టర్ కార్యాలయ సాధారణ తనిఖీ నిర్వహించారు.



# తూమార్ చెరువు సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలి : ఎమ్మెల్యే వివేకానంద్

**కుత్బుల్లాపూర్, జనవరి 12, (తెలంగాణ దిశ)** : జిహెచ్ఎంసి కొంపల్లి సర్కిల్ పరిధి దూలపల్లి డివిజన్ లోని తూమార్ చెరువును బిఆర్ఎస్ ఎల్పీవిప్,ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ వివిధ శాఖల అధికారులతో కలిసి సోమవారం అన్యాక్రాంతమవుతున్న చెరువు ప్రాంతాన్ని, తూము పూడ్చివేతను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెరువులోని కొంత ప్రాంతాన్ని కొందరు వ్యక్తులు రాత్రి సమయంలో మట్టి పోసి పూడ్చి వేస్తున్నారని, తద్వారా చెరువు అలుగు పారడంతోపాటు క్రింద ఉన్న తూమును పూడ్చివేయడం వల్ల చెరువులో అధికంగా ఉన్న నీరు రోడ్డుపై పారుతుందని, మరోపక్క స్మశాన వాటికలోకి చెరువులోని నీరు చేరడం వల్ల దహన సంస్కారాలకు తీవ్ర అంతరాయం కలుగుతుందని, ఈ సమస్యలను వెంటనే పరిష్కరించి ప్రజలకు ఇబ్బందులు కలవకుండా సమస్యకు ప్రత్యామ్నాయ మార్గం చూపి తాత్కాలిక మరమ్మత్తులతో పాటు ప్రణాళికా బద్ధంగా శాశ్వత పరిష్కారం చూపాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ, ఇరిగేషన్, మున్సిపల్ శాఖలతో పాటు వివిధ శాఖల అధికారులు, మాజీ చైర్మన్ సన్న శ్రీశైలం యాదవ్, బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, మాజీ వైస్ చైర్మన్ గంగయ్య నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు మెరుగైన భద్రత కల్పించేందుకు కలిసి పనిచేయాలి



**నేరేడ్ మెట్, జనవరి 12, (తెలంగాణ దిశ)** :మల్కాజిగిరి పోలీస్ కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన సీపీ అవినాష్ మహంతి ఐపీఎస్ ను ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఉప్పల్ నియోజకవర్గంలోని శాంతి భద్రతల పరిస్థితి, ప్రజల భద్రతకు సంబంధించిన అంశాలపై చర్చించారు. పోలీస్ శాఖతో సమన్వయం పెంచుతూ ప్రజలకు మెరుగైన భద్రత కల్పించేందుకు కలిసి పనిచేయాలని ఇరువురు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ గొల్లూరి అంజయ్య, మేకల మధుసూదన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# యువతకు ప్రేరణ... స్వామి వివేకానంద...



**కుత్బుల్లాపూర్, జనవరి 12, (తెలంగాణ దిశ)** :కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జిహెచ్ఎంసి 295 డివిజన్ భౌరంపేట్ లో సోమవారం జాతీయ యువజన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వివేకానంద జయంతి సందర్భంగా వారి విగ్రహానికి డివిజన్ నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వామి వివేకానంద యువతలో ఆత్మవిశ్వాసం, ధైర్యం, దేశభక్తిని నింపిన మహానుభావుడని అన్నారు. లేచి నిలబడండి... లక్ష్యాన్ని చేరే వరకు అగకండి అన్న ఆయన సందేశం నేటి యువతకు ఆదర్శం అన్నారు. విద్య అనేది కేవలం పుస్తక జ్ఞానం కాదని వ్యక్తిత్వాన్ని నిర్మించేదని ఆయన బోధించారని అన్నారు. ఈ కార్యక్రమంలో భౌరంపేట్ పిఎసిఎస్ చైర్మన్ మిద్దెల బాల్ రెడ్డి, నాయకులు మిద్దెల యాదిరెడ్డి, భౌరంపేట్ మాజీ కౌన్సిలర్ నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, పీసరి కృష్ణారెడ్డి, డి. ప్రభాకర్ రెడ్డి, బి. కృష్ణారెడ్డి, కె. ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ స్వామి వివేకానంద జయంతి వేడుకలు



**కుత్బుల్లాపూర్, జనవరి 12, (తెలంగాణ దిశ)** :శ్రీ స్వామి వివేకానంద జయంతిసందర్భంగా జాతీయ యువజన దినోత్సవాన్ని సోమవారం యువ మోర్చా ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. యువ మోర్చా నాయకుడు అనిరుద్ర ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి బిజెపి ప్రగతి నగర్ అధ్యక్షులు నరేంద్ర చౌదరి తో పార్టీ జిల్లా నాయకులు సుమన్ రావు, ప్రధాన కార్యదర్శి సాయి కిషోర్, స్థానిక ఉపాధ్యక్షుడు నల్లమోతు నరేష్, యువజన నాయకులు భూపాల్ రెడ్డి, నరసింహారెడ్డి, అనంతు, కార్తీక్, చైతన్య, అంజి, శకావత్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థానిక నాయకులు మాట్లాడుతూ స్వామి వివేకానందుని స్ఫూర్తిదాయకంగా తీసుకుని ఆయన చేసిన సేవలను కొనియాడారు.

# హాస్పటల్ తో పాటు ఓల్డ్ ఏజ్ హోమ్ ట్రేడ్ లైసెన్స్ లను రద్దు చేయాలి

**కుత్బుల్లాపూర్, జనవరి 12, (తెలంగాణ దిశ)** :కోర్టు కేసును చట్టాన్ని ధిక్కరించి హాస్పిటల్ తో పాటు ఓల్డ్ ఏజ్ హోమ్ ట్రేడ్ లైసెన్స్ లను రద్దు చేయాలని కోరుతూ ఆశాజ్యోతి వుమెన్ నెట్వర్క్ అధ్యక్షురాలు మల్యాల రమణి సోమవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ సి ఉమాగౌరీకి ఫిర్యాదు చేశారు. కోర్టు కేసులో ఉన్న భవనంలో హాస్పిటల్ తో పాటు ఓల్డ్ ఏజ్ హోమ్ ఏర్పాటు చేసిన నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలని ఆమె కోరారు. ఈ భవనాన్ని అద్దె కిచ్చిన ఇంటి యజమానికి నోటీసులు జారీ చేయాలని కోరారు. భవనంలో నుంచి హాస్పిటల్ ను ఖాళీ చేయించాలని హాస్పిటల్ అనుమతులను రద్దు చేయాలని ఆమె కోరారు.

# తిరుమల శ్రీవారిని దర్శించుకున్న మల్లారపు శివ సాయి గౌడ్



**తిరుమల, జనవరి 12, (తెలంగాణ దిశ) :** తిరుమల తిరుపతి శ్రీ వెంకటేశ్వర స్వామిని కీసర డివిజన్ యువజన కాంగ్రెస్ నాయకులు మల్లారపు శివ సాయి గౌడ్ దర్శించుకున్నారు. దమ్మాయిగూడ డివిజన్‌కు చెందిన యువ నాయకులు వసుపతి మణికంఠ గౌడ్, ఓర్ల శివ శంకర్ రెడ్డిలతో కలిసి స్వామివారి దర్శనం చేసుకున్నారు. ఈ సందర్భంగా శివ సాయి గౌడ్ మాట్లాడుతూ సర్వలోక సుఖాలు ప్రసాదించే తిరుమల శ్రీవారి ఆశీస్సులతో ప్రతి ఒక్కరి జీవితం సుఖసంతోషాలతో నిండాలని ఆకాంక్షించారు. ప్రజలందరికీ మంచి రోజులు రావాలని, ముఖ్యంగా యువతకు ఉపాధి, విద్యా అవకాశాలు మెరుగవ్వాలని స్వామివారిని కోరుకున్నట్లు ఆయన తెలిపారు. అలాగే, దేశం అభివృద్ధి పథంలో మరింత ముందుకు సాగాలని, సమాజంలో శాంతి, సౌభ్రాతృత్వం వెల్లివిరియాలని కోరుకున్నట్లు పేర్కొన్నారు.

## కాప్రా, నాచారంలలో
# ముమ్మరంగా ఈ వేస్ట్ సేకరణ




**కాప్రా, జనవరి 12, (తెలంగాణ దిశ) :** నాచారం సర్కిల్ పరిధిలోని మల్లాపూర్ జన ప్రియ టౌన్ షిప్ లో ఉన్న ఈ-వేస్ట్ కలెక్షన్ పాయింట్ ను సోమవారం జిహెచ్ఎంసి ఎల్ బినగర్ అదనపు కమీషనర్ వినయ్ కృష్ణారెడ్డి ఐఏఎస్, నాచారం సర్కిల్ డిప్యూటీ కమీషనర్ ఎస్. నిత్యానంద్, నాచారం సాలిడ్ వేస్ట్ మేనేజ్ మెంట్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బాలకిషన్, సాలిడ్ వేస్ట్ మేనేజ్ మెంట్ ఏఈ వెన్నెల జవాన్లు యాదగిరి, ప్రభాకర్, రామకృష్ణ, ఎస్ఎఫ్ఏలు లక్ష్మీ, పద్మ, స్వప్న, లలిత ఇతర జిహెచ్ఎంసి సిబ్బంది తో కలిసి తనిఖీలు నిర్వహించారు. అదే విధంగా కాప్రా సర్కిల్ పరిధిలో ఈ వేస్ట్ కలెక్షన్ కార్యక్రమం డిప్యూటీ కమిషనర్ శ్రీహరి ఆధ్వర్యంలో సోమవారం చేపట్టారు.

ఈ సందర్భంగా ఏఎస్ రావునగర్ డివిజన్ శ్రీనివాస్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ గ్రౌండ్, కాప్రా వార్డు ఆఫీస్ కార్యాలయం, సైనిక్ పురి షాపింగ్ కాంప్లెక్స్ (వార్డు ఆఫీస్), కుషాయిగూడ వార్డు ఆఫీస్ ఈ వేస్ట్ కలెక్షన్ చేశారు. ఈ కార్యక్రమంలో సాలిడ్ వేస్ట్ మేనేజ్ మెంట్ రవి, సానిటరీ సూపర్ వైజర్ సుదర్శన్ జవాన్ రామకృష్ణ, రాజన్, శ్రీనివాస్, సుధీర్, అశోక్, ఎస్ఎఫ్ఏ కె. లక్ష్మి వసంత, మంజుల, శిరీష, అరవింద్, సంజీవ, అశ్విన్ ప్రసాద్ కుమార్, ప్రసాద్, అంజలి, వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.




# సైబర్ ఉచ్చులో చదువుకున్నవాళ్లే ఎక్కువ



**హైదరాబాద్,తెలంగాణ దిశ :**హైదరబాద్ మియాపూర్‌కు చెందిన 40 ఏళ్ల ఐటీ ఉద్యోగి, ఇన్‌స్టాగ్రామ్‌లో వచ్చిన ఓ యాడ్ ద్వారా ట్రేడింగ్ స్కామ్‌కు గురై 38.62 లక్షలు కోల్పోయాడు. వ్యాపారంలో 1.3 కోట్లు లాభాలుగా చూపించినా, అతని ఖాతాలో జమయిన మొత్తం కేవలం 200 మాత్రమే. ఈ కేసును సైబరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.బాధితుడు మొదట ఓ వాట్సాప్ గ్రూప్‌లో చేరాడు. ఈ గ్రూప్‌లో "ప్రియా శర్మ"గా తాను పరిచయం చేసుకున్న యువతి అతనికి ట్రేడింగ్ గురించీ, అధిక లాభాలు పొందే పద్ధతుల గురించీ వివరించింది. ఆమె అతనికి "యాఐ ఇన్వెస్ట్‌మెంట్ కంపెనీ" అనే యాప్ ఉపయోగించమని సూచించింది. దీనివల్ల బ్లాక్ ట్రేడ్స్, అప్పర్ సర్క్యూట్ స్టాక్స్ వంటి విషయాల్లో మోహపూ రితమైన వ్యూహాలతో అతన్ని పెట్టుబడి పెట్టించేందుకు ప్రోత్సహిం చిందివాట్సాప్ గ్రూప్‌లో వేరే సభ్యుల ద్వారా ఇచ్చిన టెస్టిమోనియల్స్, స్క్రీన్‌షాట్‌లతో ఆకర్షితుడైన బాధితుడు తొలుత 50,000 పెట్టుబడి పెట్టి, తరువాత నెమ్మదిగా పెంచుతూ మొత్తం 14.87 లక్షలు పెట్టాడు. మొత్తంగా అతను తన ఖాతా మరియు భార్య ఖాతా ద్వారా 38.62 లక్షలు ట్రాన్స్‌ఫర్ చేశాడు.ట్రేడింగ్ జరుగుతున్న సమయంలో ప్రియా అతనికి 1 కోటి లాభాలు వచ్చాయని చెప్పింది. కానీ, ఆ మొత్తాన్ని వెనక్కి తీసుకునేందుకు ముందు, 18 లక్షలు ట్యాక్స్ క్లీయరెన్స్ పేరుతో డిమాండ్ చేసింది. బాధితుడు ఈ మొత్తం తన లాభాల నుంచి తీసుకోమని అడిగినప్పుడు, ఆమె దానికి అంగీకరించకుండా.. ట్యాక్స్‌ను వేరుగా చెల్లించాల్సిం దేనని చెప్పింది.ఇంకొక సంఘటనలో, హైదరాబాద్‌కు చెందిన 55 ఏళ్ల వ్యక్తిని ఇండియామార్ట్ అనే వాణిజ్య వెబ్‌సైట్‌లో ట్రాన్స్మిషన్ లైన్‌టూల్స్ కోసం వెతుకుతున్న సమయంలో, మోసగాళ్లు 1,17,646కు మోసగించారు. ఎంటర్‌ప్రైజెస్ అనే పేరుతో పర్సనల్ జాయింట్ అకౌంట్‌కు చెందినట్లుగా తమను పరిచయం చేసుకున్నారు. బాధితుడికి ఫోన్లో మాట్లాడి పర్చేజ్ ఆర్డర్ పంపించారు.ఏప్రిల్ 5న 1,17,646 చెల్లింపును బాధితుడు చేశాడు. అయితే అప్పటి నుంచి అతనికి ఎటువంటి సరుకు రాలేదు. ఫాలో అప్‌లో, మోసగాళ్లు వాట్సాప్ ద్వారా మరిన్ని నకిలీ రసీదులు, షిప్పింగ్ డాక్యుమెంట్లు పంపించారు.సిటీ సైబర్ క్రైమ్ ఏసీపీ శివ మారుతి మాట్లాడుతూ, "బాధితుల ఫిర్యాదుల ఆధారంగా మోసగాళ్లను గుర్తించే పనిలో ఉన్నాం" అన్నారు. ఇలాంటి నేరు జరిగినప్పుడు వెంటనే 1930 నెంబర్ కు కాల్ చేయాల్సిందిగా పోలీసులు సూచిస్తున్నారు

# ఆ నేతలు ఇద్దరు ఆల్ హ్యాపీసేనా..!

**విశాఖపట్టణం,తెలంగాణ దిశ :**మాజీ మంత్రి, టీడీపీ సీనియర్ ఎమ్మెల్యే గంటా నివాసరావు, బీజేఎల్పీ నేత విష్ణుకుమార్ రాజు మధ్య రేగిన వివాదాన్ని డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణంరాజు మలుపు తిప్పారు. ప్రజా ఫిర్యాదులపై ఏర్పడిన శాసనసభ కమిటీ సమావేశాన్ని విశాఖలో ఏర్పాటు చేసిన డిప్యూటీ స్పీకర్ రఘురామ క టమి పార్టీలోని ఇద్దరు నేతలతో సమావేశమయ్యారు.వారిద్దరితో అసలేం మాట్లాడారో.. ఎలా సర్ది చెప్పారో కానీ, రెండు రోజుల క్రితం చిర్రుబుర్రులాడిన గంటా.. ఎమ్మెల్యే విష్ణుతో చేతులు కలిపారు. దీంతో ఆ ఇద్దరి మధ్య చెలరేగిన వివాదానికి ఫుల్ స్టాప్ పడినట్లేనని చర్చ జరుగుతోంది. ప్రజా ఫిర్యాదులపై ఏర్పడిన శాసనసభ కమిటీకి అధ్యక్షత వహిస్తున్న డిప్యూటీ స్పీకర్ రఘురామక్రిష్ణంరాజు తొలి సమావేశాన్ని విశాఖలో ఏర్పాటు చేశారు.ఈ కమిటీలో రఘురామతోపాటు ఎమ్మెల్యేలు గంటా నివాసరావు, విష్ణుకుమార్ రాజు, పల్లా నివాసరావు, జగన్మోహన్, కొణతాల రామకృష్ణ సభ్యులుగా ఉన్నారు. అయితే రెండు రోజుల క్రితం విశాఖ నగరానికి చెందిన ఎమ్మెల్యేలు గంటా, విష్ణుకుమార్ రాజు మధ్య స్వల్ప వివాదం చోటుచేసుకున్న విషయం తెలిసిందే.ఇది జరిగిన రెండు రోజులకు డిప్యూటీ స్పీకర్ రఘురామ ఎంట్రీతో ఆ ఇద్దరి మధ్య గొడవకు శుభం కార్డు పడిందని అంతా చెబుతున్నారు. క టమిలో ఉంటూ విపక్షంలా వ్యవహరించడం సరికాదన్న రీతిలో ఇద్దరూ ఇప్పుడు ఒక్కటైపోయారంట. పార్టీలు వేరైనా క టమిలో కలిసికట్టుగా ఉంటూ విశాఖ అభివృద్ధి కోసం పాటుపడాలని ఇద్దరు సీనియర్ నేతలు కోరుకుంటున్నారని జిల్లా రాజకీయవర్గాల్లో చర్చ నడుస్తోంది.విశాఖ ఫిల్మ్ నగర్ భూముల లీజు విషయంలో స్థానిక ఎమ్మెల్యే గంటాకు తెలియకుండా బీజేఎల్పీ నేత విష్ణుకుమార్ రాజు మిగిలిన ఎమ్మెల్యేలతో కలిసి కలెక్టర్ కు వినతి పత్రం పంపడం వివాదానికి దారితీసింది. ఈ అంశంపై విశాఖ కార్పొరేషన్ మేయర్ ఎన్నిక సందర్భంగా కలుసుకున్న విష్ణు, గంటా.. ఫిల్మ్ నగర్ లీజుల విషయంపై బహిరంగంగా వాదులాడుకున్నారు. ఈ విషయంలో బీజేపీ ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు క్షమాపణ చెప్పినా, గంటా తీవ్ర మనస్థాపంతో అక్కడి నుంచి వెళ్లిపోయారు.విశాఖ ఫిలింనగర్ క్లబ్ కు గత ప్రభుత్వం కేటాయించిన 5 ఎకరాల భూమికి సంబంధించి కలెక్టర్ ను కలిసి విష్ణుకుమార్ రాజు లేఖ ఇవ్వడంపై గంటా మండిపడ్డారట. తన సంతకం లేకుండా తన నియోజకవర్గానికి సంబంధించిన అంశంపై కలెక్టర్ కు లేఖ ఎలా ఇస్తారంటూ విష్ణుపై గంటా ఆగ్రహం వ్యక్తం చేశారట.దీనిపై విష్ణుకుమార్ రాజు స్పందిస్తూ ఫిల్మ్ క్లబ్ కు కేటాయించిన భూమి అలాట్ మెంట్ లెటర్లో 33 ఏళ్లు అనేది మిస్సయ్యిందని దీనిపై కరెక్షన్ చేయడానికే కలెక్టర్ ని కలిసి లేఖ ఇచ్చినట్లు వివరణ ఇచ్చారు. స్థానిక ఎమ్మెల్యే సంతకం తీసుకుని కలెక్టర్ కి ఇవ్వాలని..అలా జరక్కపోవడంతో గంటాకు విష్ణు సారీ క డా చెప్పారట. దీంతో ఇద్దరి మధ్య తలెత్తిన విబేధాలు, రఘురామ ఎంట్రీతో సద్దుమణిగినట్టేనని అంటున్నారు. విష్ణు వర్సెస్ గంటా మధ్య గొడవలు ఇప్పటివి కావని..ఎప్పటినుంచో ఇద్దరి మధ్య పచ్చిగడ్డి వేస్తే భగ్గుమంటోందన్న చర్చ విశాఖ జిల్లా రాజకీయాల్లో నడుస్తోంది. ఎందుకంటే విశాఖ ఉత్తర నియోజకవర్గానికి విష్ణుకుమార్ రాజు ఎమ్మెల్యే. దాన్ని ఆయన కంచుకోటగా మార్చుకున్నారు. 2014లో అదే నియోజకవర్గం నుంచి టీడీపీ-బీజేపీ ఌర్థిగా రాజు గెలుపొందారు.ఆనాటి నుంచి నియోజకవర్గంలో ఆయనకు మంచి సంబంధాలే ఉన్నాయట. 2019లో అదే నియోజకవర్గం నుంచి బీజేపీ ఌర్థిగా విష్ణుకుమార్ రాజు, టీడీపీ నుంచి గంటా, వైసీపీ నుంచి కేకేరాజు పోటీ చేశారు. ఆ ఎన్నికల్లో గంటా విజయం సాధించారు. ఆ తర్వాత గంటా, రాజుకు మధ్య మాటలయుద్ధం తారస్థాయిలో ఉండేదట. ఒకరినొకరు ముఖం చూసుకోని స్థాయికి వెళ్లిపోయాయని వారి సన్నిహితుల మధ్య టాక్ విన్పిస్తోంది.అయితే, నిన్నటి వరకు కయ్యానికి కాలుదువ్విన ఇద్దరు నేతలు..ఇప్పుడు ఆల్ హ్యాపీస్ అంటూ చెట్టాపట్టాలేసుకొని తిరుగుతున్నా, లోలోపల మాత్రం మంట రగులుతూనే ఉంటుందని ఆ నియోజకవర్గం నేతలు మాత్రం గుసగుస లాడుకుంటున్నారట. రాబోయే రోజుల్లో ఈ వ్యవహారం ఇంకెన్ని మలుపులు తిరుగుతుందో..ఇలాగే కలిసిమెలిసి ఉంటారా లేక మళ్లీ రోడ్డెక్కి రచ్చ చేస్తారా అనేది చూడాలి.

# టచ్ మీ నాట్ గా పవన్

**గుంటూరు,తెలంగాణ దిశ :** ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ రాజ కీయాలను బాగానే అలవర్చుకున్నారు. టచ్ మి నాట్ గా ఉండటానికి అనేక కారణాలున్నాయంటున్నారు. ప్రస్తుతం ఉన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పరిస్థితి కనుచూపు మేరలో బాగుపడే అవకాశం కనిపించడం లేదు. అప్పులు చేయాలి. అలాగే ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలి. ఇచ్చిన హామీలను అన్నింటినీ అమలు చేయాలన్నా, నాలుగేళ్ల పాటు కొనసాగించాలన్నా చాలా కష్టమే. ఇప్పుడు సహకరించినట్లు కేంద్ర ప్రభుత్వం భవిష్యత్ లో సహకరించే అవకాశం ఉండకపోవచ్చు. ఎందుకంటే దాని పరిమితులు దానికి ఉంటాయి. ఎన్నికల సమయం దగ్గర పడే కొద్దీ మరింత టైట్ చేసే అవకాశం కేంద్రంలో కనిపిస్తుంది. తనపరిమితమవుతూ.. అందుకే పవన్ కల్యాణ్ ప్రతి విషయంలో పూనుకుని తిరగకుండా తన శాఖకే పరిమితమవ్వాలని నిర్ణయించుకున్నారు. క టమి ప్రభుత్వమని అంటున్నా అది పూర్తిగా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో పనిచేయడానికే వదిలేశారు. అంటే మంచి జరిగినా, చెడు జరిగినా అది చంద్రబాబు నాయుడు ఖాతాలోకే వెళుతుంది. అమరావతి విషయాన్ని తీసుకుంటే ఇంత నిధులు పెట్టి ఎందుకు ఖర్చు చేయడం అన్న ప్రశ్న జనసేనానిలోనూ ఉంది. కానీ అదే అమరావతి సక్సెస్ అయితే అదే సంపద సృష్టించే కేంద్రంగా మారితే అందుకే ఆయన ప్రతి విషయంలో మౌనం పాటించినట్లే రాజధాని అమరావతి నిర్మాణం విషయంలోనూ మౌనంగా ఉండాలని నిర్ణయించారట. మళ్లీ భూసేకరణపై... ఇటీవల చంద్రబాబు నాయుడు అమరావతి రైతులతో సమావేశమై మరో నలభై నాలుగు వేల ఎకరాల సమీకరణను చేయాలని, గ్రీన్ కోర్ ఎయిర్ పోర్టుతో పాటు అనేక వాటికి భూమి అవసరమని ఆయన రైతులతో చెప్పారు. గతంలో ప్రతిపక్షంలో ఉన్నప్పుడు తొలుత సేకరించిన 33 వేల ఎకరాలే ఎందుకని ప్రశ్నించిన పవన్ కల్యాణ్ దానికి తోడు నలభై నాలుగు వేల ఎకరాలు సేకరిం చాలన్నచంద్రబాబు నిర్ణయాన్ని క డా తప్పుపట్టలేదు. అలాగే బహిర ంగంగా సమర్థించలేదంటు న్నారు. మనకు సంబంధం లేని విషయంగా ఆయన వ్యవహరి స్తున్నట్లే కనపడుతుంది. భవిష్యత్ లో బూమ్ రాంగ్ అయినా తాను సమర్థించలేదని చెప్పుకోవడానికి వీలవుతుందని సైలెంట్ గా ఉన్నారనిపిస్తుంది.



# మాయం కానున్న మూసీ మురుగు



**హైదరాబాద్,తెలంగాణ దిశ :**మూసీ నదిలోకి మురుగు ప్రవాహాన్ని అరికట్టేందుకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం భారీ ప్రాజెక్టును చేపట్టింది. రూ. 3,100 కోట్లతో రెండు దశల్లో ట్రంక్ లైన్లు నిర్మించనున్నారు. 80 శాతం మురుగు మూసీలోకి చేరుతుండటంతో.. 39 అదనపు ఎస్టీపీలను నిర్మించనున్నారు. నిధుల సమీకరణకు ప్రయత్నిస్తున్నారు. ఉత్తరం, దక్షిణం వైపు ట్రంక్ లైన్ల నిర్మాణం చేపట్టనున్నారు. ప్రస్తుతం మూసీ నదిలోకి నేరుగా మురుగు నీరు వదలడం వల్ల శుద్ధి కేంద్రాల లక్ష్యం నెరవేరడం లేదు. ట్రంక్ లైన్లు నిర్మించడం ద్వారా మురుగు నీటిని సేకరించి.. శుద్ధి కేంద్రాలకు తరలించి, శుద్ధి చేసిన నీటిని మాత్రమే నదిలోకి వదులుతారు.హైదరాబాద్ నగరవాసులకు ఇబ్బందికరంగా మారిన మూసీ నది మురుగు సమస్యకు శాశ్వత పరిష్కారం చూపించేందుకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం నడుం బిగించింది. మూసీ నదిలోకి మురుగు ప్రవాహాన్ని పూర్తిగా నిలిపివేయాలనే లక్ష్యంతో మూసీ నది పరీవాహక ప్రాంత అభివృద్ధి సంస్థ (ఎంఆర్‌డీసీఎల్) విస్తృత ప్రణాళికను సిద్ధం చేస్తోంది. ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్టును రెండు దశల్లో రూ. 3,100 కోట్ల వ్యయంతో చేపట్టనున్నారు. రెండేళ్లలో ఈ పనులు పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు.త్వరలో జలమండలి ఇంజనీర్లతో కలిసి క్షేత్రస్థాయిలో పర్యటించి.. మురుగు కలుస్తున్న ప్రాంతాలను గుర్తించి.. లోటుపాట్లను విశ్లేషించిన తర్వాత కార్యాచరణ ప్రణాళికను రూపొందిస్తామని ఎంఆర్‌డీసీఎల్ అధికారులు తెలిపారు. ప్రస్తుతం హైదరాబాద్ నగరంలో రోజువారీగా ఉత్పత్తి అవుతున్న మురుగు నీటిలో 80 శాతం మూసీ నదిలోకి చేరుతోంది. ఔటర్ రింగ్ రోడ్డు (ఓఆర్‌ఆర్) మధ్యలో 55 కిలోమీటర్ల మేర ప్రవహిస్తున్న నది పూర్తిగా మురుగుతో నిండిపోయింది.గతంలో జంట జలాశయాల నుంచి నార్సింగి వరకు కొంతవరకు స్వచ్ఛమైన నీరు కనిపించేది.

అయితే.. ఎగువ ప్రాంతాల్లో జనావాసాలు పెరగడంతో పరిస్థితి పూర్తిగా మారిపోయింది. నార్సింగి నుంచి గౌరెల్లి వరకు నదికి ఇరువైపులా 45 కిలోమీటర్ల మేర 2,000 మిమీ నుంచి 2,600 మిమీ డయా పైపులైన్లతో మురుగును మళ్లించాలని గత ప్రభుత్వ హయాంలో ప్రతిపాదనలు సిద్ధం చేశారు.రూ. 3,100 కోట్ల వ్యయంతో డీపీఆర్ క డా సిద్ధమైం ది.ఆ ప్రణాళికను ప్రస్తుత ప్రభుత్వం అమలు చేయాలని భావిస్తోంది ప్రస్తుతం నగరంలో 52 మురుగునీటి శుద్ధి కేంద్రాలు (ఎస్టీపీలు) ఉండగా.. సివరేజీ మాస్టర్ ప్లాన్ ప్రకారం మరో 39 ఎస్టీపీలు నిర్మిం చాల్సి ఉంది.

# సిటిజన్ కానిస్టేబుల్స్...

**హైదరాబాద్,తెలంగాణ దిశ :**రాంగ్‌రూట్‌లో వెళ్తే ట్రాఫిక్ పోలీస్ ఫోటో కొట్టి ఫైన్ వేయడం మనకు తెలిసిన విషయమే. అయితే ఎక్కడైనా ట్రాఫిక్ పోలీస్ లేదని తెలిస్తే మాత్రం వాహనదారులు మొత్తం ఇష్టం వచ్చినట్లు వెళ్తూ ఉంటారు. రాంగ్ రూట్‌లో వెళ్లి ప్రమాదాలకు కారణమైన వారిని మనం నిత్యం చూస్తూనే ఉంటాం. అందుకే ఇప్పుడు ట్రాఫిక్ పోలీసులు కొత్త రూల్ తీసుకువచ్చారు. రాంగ్ రూట్‌లో వెళ్తున్న వాహనదారులను ఎవరైనా ఫోటో తీసి పంపిస్తే.. అలాంటి వారికి జరిమానాలు వేసే నిర్ణయం తాజాగా అమల్లోకి వచ్చింది.హైదరాబాద్ నగరంలో రోజురోజుక వాహనాలు పెరిగిపోతూనే ఉన్నాయి. అదే సమయంలో ట్రాఫిక్ క డా నిత్యం పెరుగుతూనే ఉంది. ఇక ట్రాఫిక్ ఉల్లంఘించి వెళ్లే వాహనదారుల సంఖ్య క డా అదే స్థాయిలో పెరుగుతోంది. దీంతో ఎక్కడికక్కడ ప్రమాదాలు జరుగుతున్నాయి. మరోవైపు.. అందులో రాంగ్ రూట్ కారణంగా జరిగే ప్రమాదాలు, మరణాల సంఖ్య ఎక్కువగా ఉండటం తీవ్ర ఆందోళనకు గురి చేస్తోంది. ఈ నేపథ్యంలోనే సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసులు.. రాంగ్ రూట్‌లో వెళ్లే వాహనదారుల భరతం పట్టేందుకు సిద్ధం అయ్యారు. ఎవరైనా రాంగ్ రూట్‌లో వెళ్తే వారికి జేబులు చిల్లులు పడేలా ఫైన్లు వేస్తున్నారు. అయితే ఇదంతా ట్రాఫిక్ పోలీసులు ఉండే జంక్షన్ల మాత్రమే ఇప్పటివరకు ఉండేది. కానీ ఇక నుంచి సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో ఇలాంటి రాంగ్ రూట్ డ్రైవింగ్ లేకుండా చేసేందుకు అధికారులు చర్యలు తీసుకున్నారు.ఇందులో భాగంగానే ట్రాఫిక్ పోలీస్ లేని ప్రాంతాల్లో రాంగ్‌రూట్‌లో వెళ్లే వాహనదారుల ఫోటోలు తీసే అధికారాన్ని సాధారణ ప్రజలకు, వాహనదారులకు కల్పించారు. ఎవరైనా రాంగ్ రూట్‌లో వెళ్లినట్లు గమనిస్తే.. వారి వాహనం ఫోటో తీసి తమకు పంపిస్తే.. అలాంటి వారికి ఫైన్లు విధిస్తామని సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసులు కొత్త రూల్ తీసుకువ చ్చారు. ఈ క్రమంలోనే సైబరాబాద్ ట్రాఫిక్ పోలీస్ అధికారిక ఎక్స్ ఖాతాలో ఒక ఆసక్తికరమైన ట్వీట్ పెట్టారు. ట్రాఫిక్ రూల్స్‌ను అతిక్రమించి రాంగ్‌రూట్‌లో వెళ్లే వాహనాల ఫోటోలు, వీడియోలు తీసి పంపాలని విజ్ఞప్తి చేశారు. అలాంటి ఫోటోలు వీడియోలను తమ వాట్సాప్ నెంబర్ 9490617346కు పంపించాలని.. వాటితోపాటు ఆ వాహనం లొకేషన్, టైమ్, డేట్ వంటి పూర్తి వివరాలను పంపించాలని ట్వీట్‌లో సూచించారు. రాంగ్‌రూట్‌లో వెళ్లిన వాహనదారులకు జరిమానాలు విధించి.. సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసులు ముక్కుపిండి వసూలు చేయనున్నారు.

## Change of Name

**I, Bathini Prashanthi Goud, W/o. Bathini Sathish Goud R/o.5-98/2, Sai Chandra Colony, Dammaiguda, Keesara Mandal, medchal Malkajgiri dist, TG. have My Name Wrongly Mentioned in My Passport as Battini Prashanthi, But Correct name is Bathini Prashanthi Goud. For all Future purposes.**

**Declarant: Bathini Prashanthi Goud**

# వన్ టైమ్ ఎంపీగానే గోరంట్ల



**అనంతపురం,తెలంగాణ దిశ :**మాజీ పార్లమెంటు సభ్యుడు గోరంట్ల మాధవ్ కు ఈసారి క డా వైసీపీలో టిక్కెట్ దొరకడం కష్టమే. ఆయన అనేక రకాలుగా ప్రయత్నాలు చేస్తున్నప్పటికీ పార్టీ అధికారంలోకి వస్తే రాజ్యసభ లేదా ఎమ్మెల్సీ వంటి నామినేటెడ్ పోస్టు ఇస్తారేమో కానీ ప్రత్యక్ష ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం మాత్రం ఇక దొరకదన్నది పార్టీ వర్గాల నుంచి అందుతున్న సమాచారం. ఆయన వరసగా అనేక వివాదాలలో క రుకున్నందున, పార్టీకి ఇబ్బందికరంగా మారినందున ఆయనకు ఎక్కడా అసెంబ్లీ, పార్లమెంటు టిక్కెట్ ఇచ్చే అవకాశం లేదని తెలిసింది. గోరంట్ల మాధవ్ కు క డా ఇటీవల కాలంలో చూచాయగా ఈ విషయాన్ని పార్టీ నాయకత్వం చెప్పినట్లు పెద్దయెత్తున ప్రచారం జరుగుతుంది. పోలీస్ శాఖలో సర్కిల్ ఇన్స్పెక్టర్ గా, పోలీస్ అధికారుల సంఘం నేతగా ఉండి, ఉద్యోగానికి స్వచ్ఛంద పదవీ విరమణ చేసి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. జగన్ హిందూపురంలో బీసీలకు టిక్కెట్ ఇవ్వాలనుకుంటున్న జగన్ కు గోరంట్ల మంచి ఛాయిస్ గా కనిపించారు. దీంతో ఆయనకు ఈ ఎన్నికల్లో హిందూపురం పార్లమెంటు టిక్కెట్ దక్కింది. అన్నీ కలిసొచ్చి విజయం సాధించారు. గెలిచిన తర్వాత అనేక వివాదాల్లో చిక్కుకున్నారు. పార్లమెంటు సభ్యుడిగా మంచి పేరు తెచ్చుకున్నా వ్యక్తిగత విషయాలతో ఆయన ఇబ్బంది పడ్డారు. పార్టీని క డా ఇబ్బందుల్లోకి నెట్టారు. సామాజికవర్గం కోటాలో తనకు సీటు దక్కుతుందని ఇన్నాళ్లు భావించిన గోరంట్ల మాధవ్ కు మాత్రం ఇక ఆశ నెరవేరనట్లేనని అనుకోవాలి... వైసీపీకి నమ్మకమైన నేతగా గోరంట్ల మాధవ్ ఉన్నప్పటికీ ఆయన పత్తికొండ, రాప్తాడు నియోజకవర్గాలపై కన్నేశారు. కానీ అక్కడ అప్పటికే వైసీపీకి చెందిన బలమైన నేతలున్న కారణంగా వచ్చే ఎన్నికల్లోనూ ఎక్కడా గోరంట్ల మాధవ్ కు సీటు దక్కే అవకాశాలు లేవు. తమ నియోజకవర్గాల్లో వేలు పెడుతున్నారంటూఅక్కడి నేతలు గోరంట్ల మాధవ్ పై వైసీపీ నాయకత్వానికి ఫిర్యాదుచేసినట్లు తెలిసింది. దీంతో వైసీపీ కి చెందిన ముఖ్య నాయకుడు ద్వారా జగన్ గోరంట్లకు సమాచారం పంపారని, ఆ నియోజకవర్గాల్లో వేలు పెట్టవద్దని సూచించినట్లు తెలిసింది. వైసీపీ అధికారంలోకి వస్తే నామినేట్ పదవి మాత్రం ఖచ్చితంగా దక్కుతుంది. అందుకే గోరంట్ల మాధవ్ ఇటీవల కాలంలో సైలెంట్ గా ఉన్నారు.

## తెలుగు రాష్ట్రాల ప్రజలకు గుడ్‌న్యూస్..

# తిరుపతి, షిర్డీ వెళ్లేందుకు ప్రత్యేక రైళ్లు..!



**హైదరాబాద్,తెలంగాణ దిశ :**తిరుపతి, షిర్డీ వెళ్లే తెలుగు రాష్ట్రాల ప్రయాణికులకు దక్షిణ మధ్య రైల్వే శుభవార్త చెప్పింది. తిరుపతి–షిర్డీ–తిరుపతి, చర్లపల్లి–తిరుపతి–చర్లపల్లి మధ్య ప్రస్తుతం నడుస్తున్న ప్రత్యేక రైళ్లను వచ్చే ఏడాది జనవరి ఒకటో తేదీ వరకు పొడిగిస్తున్నట్లు పేర్కొంది. తిరుపతి–షిర్డీ సాయినగర్ (07637) రైలు నవంబర్ 30 నుంచి డిసెంబర్ 28 వరకు పొడిగిస్తున్నట్లు తెలిపింది. ఈ రైలు ప్రతివేకువ జామున 4గంటలకు బయలుదేరి.. మరుసటి రోజు ఉదయం 10.45 గంటలకు గమ్యస్థానం చేరుతుంది. షిర్డీ సాయినగర్–తిరుపతి (07638) రైలు డిసెంబర్ ఒకటి నుంచి 29వ తేదీ వరకు పొడిగించినట్లు తెలిపింది. ఈ రైలు ప్రతి సోమవారం రాత్రి 7.45 గంటలకు బయలుదేరివేకువ జామున 1.30గంటకు తిరుపతికి చేరుతుంది. చర్లపల్లి–తిరుపతి (07001) రైలు డిసెంబర్ 3 నుంచి 31 వరకు ప్రతి నడుస్తుందని తెలిపింది. ఈ రైలు రాత్రి 9.20 గంటలకు చర్లపల్లి నుంచి బయలు దేరి.. మరుసటి రోజు మధ్యాహ్నం 12.30 గంటలకు తిరుపతి చేరుకుంటుందని పేర్కొంది. తిరుపతి–చర్లపల్లి (07002) రైలు డిసెంబర్ 4 నుంచి జనవరి 1 వరకు రైలు రాకపోకలు సాగిస్తుందని.. ఈ రైలు సాయంత్రం 4.40 గంటలకు బయలుదేరి.. మరుసటిరోజు ఉదయం 8 గంటలకు గమ్యస్థానం చేరుకుంటుందని వివరించింది.

# విశాఖలో స్థలాల కోసం అన్వేషణ!


**విశాఖపట్టణం,తెలంగాణ దిశ :** 'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' విధానంతో దూసుకుపోతున్న క టమి ప్రభుత్వం.. విశాఖలో జరిగిన సీఐఐ భాగస్వామ్య సదస్సులో రూ. 13.21 లక్షల కోట్ల పెట్టుబడులను ఆకర్షించింది. ఈ మేరకు వివిధ కంపెనీలతో 613 ఎంవోయూలు కుదుర్చుకుంది. అందులో విశాఖ కేంద్రంగా పరిశ్రమలు ఏర్పాటు చేసేందుకు రూ. లక్ష కోట్ల విలువగల 99 ఒప్పందాలు ఉన్నాయి. పెట్టుబడులు పెట్టడానికి ముందుకువచ్చిన కంపెనీలు.. పరిశ్రమల ఏర్పాటు చేసేందుకు భూములు సిద్ధం చేసి, విద్యుత్, నీటి సదుపాయాలు కల్పించడానికి ప్రభుత్వం కార్యాచరణ రూపొందిస్తోంది. తమది స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానమంటూ దూసుకెళ్తోంది క టమి ప్రభుత్వం. రాష్ట్రానికి పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యంగా తీవ్ర ప్రయత్నాలు చేస్తోంది. ఇటీవల విశాఖలో జరిగిన సీఐఐ భాగస్వామ్య సదస్సులో ఆ మేరకు పెట్టుబడులు రాబట్టడంలో విజయం సాధించింది. ఈ సదస్సులో రూ. 13.21 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు. మొత్తం 613 ఎంవోయూలు కుదుర్చుకున్నట్లు తెలిపారు. ఇందులో విశాఖపట్నం కేంద్రంగా ఏర్పాటు కానున్న సంస్థలకు సంబంధించి 99 ఒప్పందాలు ఉన్నాయి. వీటి ద్వారా రూ. 98,917 కోట్లు పెట్టుబడులు రానున్నాయి. అయితే కేవలం అవగాహన ఒప్పందాలతోనే సరిపెట్టకుండా.. వీలైనంత త్వరగా కార్యరూపం దాల్చేలా చర్యలు ప్రారంభించింది.విశాఖలో ఏర్పాటయ్యే పరిశ్రమలకు సంబంధించి కుదిరిన ఎంవోయూలను అమలు చేసేలా ప్రభుత్వం రంగంలోకి దిగింది. ఈ మేరకు ఇప్పటికే కార్యాచరణ రూపొందించామని కలెక్టర్ హరేంధిర ప్రసాద్ వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్ ఎకనామిక్ డెవలప్‌మెంట్ బోర్డు (ఏపీఈడీబీ) సూచనల మేరకు.. ఆయా పరిశ్రమల ఏర్పాటుకు అవసరమైన భూ కేటాయింపులు, విద్యుత్తు కనెక్షన్, నీటి సదుపాయాల కల్పన, ఇతర మౌలిక వసతుల ఏర్పాటుకు తర్యలు తీసుకుంటామని చెప్పారు. ఈ మేరకు గురువారం జరిగిన మీడియా సమావేశంలో కలెక్టర్ వెల్లడించారు.పరిశ్రమల ఏర్పాటు కోసం 500 నుంచి 600 ఎకరాల భూములు ఇప్పటికే సిద్ధంగా ఉన్నాయని కలెక్టర్ తెలిపారు. వీటికి అదనంగా 1200 ఎకరాలను విశాఖపట్నం మెట్రోపాలిటన్ రీజియన్ డెవలప్‌మెంట్ అథారిటీ ( వీఎంఆర్‌డీఏ) ద్వారా సమీకరించేందుకు ప్రణాళిక చేస్తున్నామని వెల్లడించారు. మరోవైపు, విశాఖ సీఐఐ సదస్సులో కుదిరిన ఒప్పందాల్లో.. అధిక శాతం ఐటీ, టూరిజం, డేటా సెంటర్లకు సంబంధించిన పెట్టుబడులు ఉన్నాయని కలెక్టర్ చెప్పారు. ఇందులో 7 ఐటీ సంస్థలకు ఇప్పటికే భూమి పూజ కార్యక్రమాలు పూర్తి అయినట్లు వెల్లడించారు. కాగా, ఈ మొత్తం పెట్టుబడులు పూర్తి స్థాయిలో కార్యరూపం దాల్చితే.. 2,58,089 మందికి ఉద్యోగాలు లభించే అవకాశం కలుగుతుందని ఆయన చెప్పారు.మరోవైపు, విశాఖ సీఐఐ సదస్సుకు 60 దేశాల నుంచి 4,975 మంది ప్రతినిధులు వచ్చారు. వీరిలో అంతర్జాతీయ ప్రతినిధులు 640 మంది ఉండగా, దేశీయ ప్రతినిధులు 1135 మంది ఉన్నారు. 185 మంది దౌత్యవేత్తలతో పాటు ఎంవోయూల భాగస్వాములు 1,575 మంది సదస్సుకు హాజరయ్యారు. రెండ్రోజుల సదస్సులో 41 సెషన్లు నిర్వహించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు 24 ద్వైపాక్షిక సమావేశాల్లో, 16 వ్యాపార సమావేశాల్లో పాల్గొన్నారు.

# గ్లోబల్ సిటీగా హైదరాబాద్



**హైదరాబాద్,తెలంగాణ దిశ :**ప్రపంచంలోని అత్యుత్తమ నగరాల జాబితా 2025 –26 ప్రకారం, లండన్ ఈసారి క డా ప్రపంచంలోని అత్యుత్తమ నగరాల జాబితాలో అగ్రస్థానంలో ఉంది. ఈ జాబితాలో న్యూయార్క్ రెండో స్థానంలో ఉంది. వాస్తవానికి, ప్రతి సంవత్సరం ప్రపంచంలోని అత్యుత్తమ నగరాల జాబితాను తయారు చేస్తారు, ఇందులో నివసించడానికి, తిరగడానికి, పని చేయడానికి ఏ నగరం ఉత్తమమో చూస్తారు. ఈ నివేదికను రెజోనెన్స్ కన్సల్టెన్సీ ఉ ఇప్సోస్ తయారు చేసింది. ఇందులో 10 లక్షలకుపైగా జనాభా కలిగిన 270 కంటే ఎక్కువ నగరాలను మూల్యాంకనం చేస్తారు. దీని తరువాత, ప్లేస్ పవర్ స్కోర్ ఆధారంగా, ప్రపంచంలోని అత్యుత్తమ నగరం ఏంటో తెలుస్తుంది. ఒక నగరాన్ని మంచిది లేదా అత్యుత్తమమైనదిగా ప్రకటిం చడానికి, దానిని అనేక విధాలుగా పరీక్షిస్తారు. ఈ పాయింట్లలో నగర జీవనశైలి, భద్రత, ఉపాధి అవకాశాలు, విద్య, సంస్కృతి, ఆర్థిక బలం, పర్యావరణం వంటివి ఉన్నాయి. ఈ అన్ని అంశాలను కలిపి ఏ నగరం ఇతరులకన్నా ముందుందో నిర్ణయిస్తారు.ఈ పాయింట్లలో, నగరాన్ని జీవించే సామర్థ్యం ఆధారంగా క డా చూస్తారు. ఈ పారామీటర్‌లో, నగరం రోజువారీ సౌకర్యాలు, పరిశుభ్రత, ట్రాఫిక్, ఆరోగ్య సేవలు, జీవనశైలి ఖర్చు, మౌలిక సదుపాయా లను క డా చూస్తారు. ఏదైనా నగరం ఈ అన్ని విషయాల్లో మెరుగ్గా ఉంటే, దాని జీవనయోగ్యత స్కోరు క డా ఎక్కువగా ఉంటుంది. దీనితోపాటు, జీవించే సామర్థ్యం, ఒక నగరంలో సౌకర్యాలు ఉండటం మాత్రమే సరిపోదు. అక్కడ వాతావరణం ఎలా ఉందో క డా ముఖ్యం. ఈ విభాగంలో సంస్కృతి, వినోదం, సామాజిక వాతావరణం, నైట్‌లైఫ్, ప్రజల సంతృప్తిని చూస్తారు. ఏ నగరాల్లోనైతే శక్తి , సంస్కృతి ఎక్కువగా ఉంటాయో, అవి ఈ జాబితాలో అగ్రస్థానంలో ఉంటాయి.ఏదైనా నగరం అసలు బలం దాని ఆర్థిక పరిస్థితి ద్వారా గుర్తిస్తారు. ఉపాధి అవకాశాలు, విద్య స్థాయి, స్టార్టప్‌లు, సంస్కృతి, సాంకేతికత, ఆదాయ మార్గాలు అన్నీ దాని శ్రేయస్సులో భాగం. ఆర్థిక అవకాశాలు ఎక్కువగా ఉన్న నగరాలు ప్రపంచవ్యాప్తంగా మరింత ఆకర్షణీయంగా పరిగణిస్తారు.ఇటీవల విడుదలైన ఈ నివేదికలో లండన్ వరుసగా 11 సార్లు ప్రపంచంలోనే అత్యుత్తమ నగరంగా నిలిచింది. దీని తరువాత న్యూయార్క్, పారిస్, టోక్యో, మాడ్రిడ్, సింగపూర్, రోమ్, దుబాయ్ వంటి నగరాలు టాప్ 10లో ఉన్నాయి. భారతదేశం నుంచి కేవలం నాలుగు నగరాలు మాత్రమేఈ నివేదికలో చేరాయి. ఈ భారతీయ నగరాల్లో బెంగళూ రు, ముంబై, ఢిల్లీ, హైదరాబాద్ ఉన్నాయి. వీటిలో హైదరాబాద్ 82వ స్థానంలో ఉంటే బెంగళూరు 29వ స్థానంలో ఉంది. ముంబై 40వ ర్యాంకు, ఢిల్లీ 54వ ర్యాంకు సాధించాయి.

# క్రెడిట్ కార్డులు వరమా? శాపమా?



### అప్పుల ఊబిని తప్పించే మార్గాలేవి!

దుర్వినియోగం చేస్తే క్రెడిట్ కార్డులు అప్పుల ఊబిలోకి లాగేస్తాయి. కానీ క్రమశిక్షణతో వాడుతూ.. పూర్తిస్థాయిలో చెల్లింపులు జరిపి, ఖర్చులను అదుపులో పెడితే మీ రుణపరపతిని అమాంతం పెంచేస్తాయి. అధిక వడ్డీరేట్లు, ఆర్థిక ఒత్తిళ్లనూ అధిగమించవచ్చు. ఇంతకీ క్రెడిట్ కార్డులు.. వినియోగదారులపట్ల వరమా..? శాప మా..? రుణాల ఉచ్చు నుంచి తప్పించుకోవడానికున్న మార్గాలేవి? దేశంలో క్రెడిట్ కార్డుల వినియోగం పెద్ద ఎత్తున పెరిగిపోయింది. గత కొన్నేండ్లలో క్రెడిట్ కార్డు యూజర్ల సంఖ్య జెట్ స్పీడ్‌తో పెరిగిపోయిందంటే ఎంతమాత్రం అతిశయోక్తి కాదు. మార్కెట్‌లో సులభంగానే క్రెడిట్ కార్డులు లభిస్తుండటం, ఆకర్షణీయ ఆఫర్లు, పెరిగిన వినిమయ శక్తి.. ఇవన్నీ క డా ఇందుకు కారణమే. అయితే మితిమీరుతున్న క్రెడిట్ కార్డుల వినియోగం.. కార్డుదారులు, గృహస్తులను అప్పుల ఊబిలోకి లాగుతున్నదన్న ఆందోళనలు వ్యక్తమవుతున్నాయిప్పుడు. కానీ రుణ సాధనాలను వాడుతున్నప్పుడు క్రెడిట్ కార్డు వినియోగదారులు ఎలా ఉంటున్నారు? మరెలా ఆలోచిస్తున్నారు? అన్నది ఇక్కడ ప్రశ్న. మరి దీనిపై ఆర్థిక నిపుణులు ఏమంటున్నారు?

ఇదీ సంగతి..: అధిక వడ్డీరేట్లు క్రెడిట్ కార్డు వినియోగదారులను అప్పుల ఊబిలో పడేస్తున్నాయి. దేశంలో ప్రస్తుతం వాడకంలో ఉన్న చాలా క్రెడిట్ కార్డులపై యూజర్లు గడువులోగా బకాయిలను చెల్లించకపోతే గరిష్ఠంగా 30 నుంచి 42 శాతం చార్జీలు పడుతున్నాయి. చిన్నచిన్న బకాయిలపైనా వడ్డీ భారం తడిసి మోపెడవుతున్నది. ఇక ఎడాపెడా ఖర్చులు చేసి, ఆపై మొత్తం బకాయిలను చెల్లించకుండా చాలామంది మినిమం పేమెంట్స్‌తోనే సరిపెడుతున్నారిప్పుడు. దీనివల్ల కార్డును అప్పటికప్పుడు యాక్టివ్‌గా ఉంచుకుంటున్నా.. దీర్ఘకాలంలో మాత్రం యూజర్లు అప్పుల ఊబిలో పడే ప్రమాదం ఏర్పడుతున్నది. 'ఇప్పుడు వాడుకోండి.. ఆ తర్వాత చెల్లించండి', 'సులభ వాయిదాల్లో పేమెంట్స్ చేయండి'.. ఇలా రకరకాల ఆఫర్లు క్రెడిట్ కార్డు యూజర్లను అవసరం లేకపోయినా ఖర్చులకు ప్రేరేపిస్తున్నాయి. ఫలితంగా చివరకు డిఫాల్టర్లుగా మిగిలిపోతున్నవారెందరో.

ఇవే సమస్యలు: క్రెడిట్ కార్డు వినియోగదారుల్లో చాలామందికి ఆర్థిక క్రమశిక్షణ అంతంతమాత్రంగానే ఉంటున్నది. బకాయిలను ఎప్పటికప్పుడు క్లియర్ చేయకుండా.. తదుపరి నెలల్లోకి తీసుకెళ్లడం వారిపై రుణ భారాన్ని పెంచేస్తున్నది. నిజానికి క్రెడిట్ కార్డు రుణ నిర్వహణ అనేది చాలా కీలకం. ప్రభావవంతంగా, వివేకంతో వినియోగిస్తేనే లాభదాయకం. బ్యాంకులు ఇస్తున్నాయి కదా.. అని చాలామంది అనేక కార్డులను తీసుకుంటున్నారు. దీనివల్ల రీపేమెంట్లు అస్తవ్యస్తంగా తయారవుతున్నాయి. క్రెడిట్ కార్డులతో ఏటీఎంల్లో నగదు ఉపసంహరణలు చేస్తున్నారు. అయితే ఈ లావాదేవీలకు అధిక ఫీజులుంటాయి. మొదటి రోజు నుంచే చార్జీలు వర్తిస్తాయి. తెలియకుండానే భారం పడుతుంది.

ఇలా చేయండి..: క్రెడిట్ కార్డు బకాయిలను క్లియర్ చేయడానికి నెలవారీ రీ–పేమెంట్ రూల్‌ను పెట్టుకోండి. మినిమం బ్యాలెన్స్‌లు కాకుండా పూర్తిస్థాయిలో బకాయిలను చెల్లించండి.

క్రెడిట్ లిమిట్‌ను మీ ఖర్చులకున్న పరిమితిగా భావిస్తే అనవసరపు వ్యయాలను దూరం పెట్టవచ్చు. ఖర్చులను తెలుసుకోవడానికి డిజిటల్ యాప్‌లు, స్టేట్‌మెంట్లను వాడండి. రివార్డులను రిడీమ్ చేసుకోండి. కానీ వాటిని వాడుకోవద్దు.

క్రెడిట్ కార్డులను అజాగ్రత్తగా వాడితే అప్పుల కుప్పే. క్రమశిక్షణతో వినియోగిస్తేనే సత్ఫలితాలుంటాయి. అందుకే క్రెడిట్ కార్డును ఓ స్వల్పకాలిక రుణంగా భావించాలి. కొనుగోళ్లు, ఖర్చులపై అవగాహన ఉండాలి. బకాయిలను పూర్తిగా చెల్లిస్తే రుణ పరపతి పెరుగుతుంది. ఇస్తున్నారుకదా అని ప్రతీ కార్డునూ తీసుకోవద్దు. రెండుకు మించి క్రెడిట్ కార్డులుంటే రుణ భారమే. కార్డుకున్న రుణ పరిమితిని పూర్తిగా వాడుకోవద్దు. 70 శాతం మించి వాడకపోవడమే మంచిది.

# గంజాయి విక్రయిస్తున్న ఇద్దరు అరెస్ట్

### 150 గ్రాముల డ్రై గంజాయి స్వాధీనం సమాచారం అందించి నేరాల నియంత్రణకు సహకరించాలని ప్రజలకు సీఐ విజ్ఞప్తి




**మందమర్రి,తెలంగాణ దిశ :** గంజాయి అక్రమ రవాణా మరియు విక్రయా లను అరికట్టడంలో భాగంగా, మందమర్రి సర్కిల్ పోలీసులు చేపట్టిన ప్రత్యేక నిఘాలో ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేసి, వారి వద్ద నుంచి 150 గ్రాముల డ్రై గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. మందమర్రి ఎస్ఐ ఎస్. రాజశేఖర్ మరియు రామకృష్ణాపూర్ పోలీస్ సిబ్బందితో క డిన బృందం ఈరోజు ఉదయం 10:00 గంటల ప్రాంతంలో సర్కిల్ పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా, రామకృష్ణాపూర్ సమీపంలోని ఎస్.సి.సి.ఎల్. ఏరియా ఆసుపత్రి వద్ద ఇద్దరు వ్యక్తులు అనుమానా స్పదంగా కనిపించారు. వీరిని అదుపులోకి తీసుకుని విచారించగా, వారు 1. గంగాధరి పృధ్వితేజ (వయస్సు 20, ఐటీఐ విద్యార్థి, రామ కృష్ణాపూర్) మరియు 2. ఎస్.కె. గౌసియా (వయస్సు 35, క లీ, మంచిర్యాల) గా గుర్తించారు.పృధ్వితేజ వద్ద నుంచి 150 గ్రాముల డ్రై గంజాయి ప్యాకెట్‌ను స్వాధీనం చేసుకున్నారు. అనంతరం జరిపిన విచారణలో, నిందితురాలు ఎస్.కె. గౌసియా మహారాష్ట్రలోని బల్లార్షా రైల్వే స్టేషన్ వద్ద గంజాయిని తక్కువ ధరకు కొనుగోలు చేసి, ఇక్కడ పృధ్వితేజకు విక్రయిస్తున్నట్లు ఒప్పుకుంది. పృధ్వితేజ ఆ గంజాయిని యువతకు అమ్ముతున్నట్లు వెల్లడైంది. నిందితుల వద్ద నుంచి గంజాయితో పాటు, విక్రయానికి సంబంధించిన రూ. 1,500/– నగదును, ఒక మొబైల్ ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నారు.ఈ సందర్భంగా మందమర్రి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శశిధర్ రెడ్డి మాట్లాడుతూ, యువత భవిష్యత్తును నాశనం చేసే గంజాయి, డ్రగ్స్ విక్రయాలపై పోలీసులు కఠినంగా వ్యవహరిస్తారని స్పష్టం చేశారు. ఎవరైనా గంజాయి కొనుగోలు చేసినా, విక్రయించినా చట్టపరమైన తీవ్ర చర్యలు తప్పవని హెచ్చరించారు.

ప్రజలకు విజ్ఞప్తి: "గంజాయి మరియు ఇతర మాదక ద్రవ్యాల కొనుగోలు, అమ్మకాలు లేదా రవాణాకు సంబంధించిన సమాచారం ఏమైనా తెలిస్తే, వెంటనే పోలీసులకు తెలియజేయగలరు. సమాచారం అందించిన వారి వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచబడతాయి. మాదక ద్రవ్యాల రహిత సమాజం కోసం ప్రజలు పోలీసులకు సహకరించాలని కోరుతున్నాము.

# కార్మిక హక్కులను కాలరాస్తున్న కేంద్ర ప్రభుత్వం

### -ఐఎన్టియుసి కేంద్ర కార్యదర్శి గడ్డం తిరుపతి యాదవ్



**కమాన్ పూర్,తెలంగాణ దిశ :** కేంద్ర ప్రభుత్వం తీసుకు వచ్చిన కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్లను తీవ్రంగా వ్యతిరేకిస్తూ ఐఎన్టియుసి అధ్యక్షులు సంజీవరెడ్డి, సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ గార్ల ఆదేశాల మేరకు జరగనున్న కేంద్ర, రాష్ట్ర కార్మిక సంఘాల సంయుక్త కార్యాచరణ కార్యక్రమంలో భాగంగాఓసీ1లో నల్ల బ్యాడ్జీలను ధరిస్తూ ఉద్యోగులందరూ నిరసన తెలిపాలని, ఈ కార్యక్రమంలో అన్ని కార్మిక సంఘాల జేఏసీ మద్దతు ఇవ్వాలని పిలుపునిస్తూ, కార్మిక హక్కులను కాలరాస్తున్న కేంద్ర ప్రభుత్వం వెంటనే కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్లను రద్దు చేయాలనీ ఓసి1 సైట్ ఆఫీసులో ఐఎన్టియుసి కేంద్ర కార్యదర్శి గడ్డం తిరుపతి యాదవ్ కార్మికులతో సమావేశములో మాట్లాడారు. కార్మికుల హక్కుల రక్షణకు అందరూ కలిసి రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో సలీం, రమేష్, రాంచం దర్ రావు, కొండల్ రెడ్డి, వెంకన్న, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# చెత్తను వేయకుండా సూపర్ ప్లాన్



**విశాఖపట్టణం,తెలంగాణ దిశ :** ఖాళీ ప్రదేశాల్లో చెత్త వేయకుండా నివారించేందుకు గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ కొత్త ఆలోచన చేసింది. స్థానికుల సహకారంతో దీనిని అమలు చేస్తోంది. చెత్త వేసే ప్రదేశాలను శుభ్రపరిచి.. దేవుడి ఫోటోలు, మొక్కల కుండీలు, ముగ్గులు ఏర్పాటు చేస్తున్నారు. దీని ద్వారా ఆ ప్రదేశంలో మరోసారి చెత్త వేయకుండా చర్యలు తీసుకుంటున్నారు. కొన్ని ప్రదేశాల్లో ఇది మంచి ఫలితాలు ఇవ్వటంతో త్వరలోనే విశాఖ నగరం మొత్తం అనుసరించేందుకు సన్నాహాలు చేస్తున్నారు.వీధుల్లో నడిచివెళ్లేటప్పుడూ.. కొన్నిసార్లు గోడలపై గమనించే ఉంటారు.. ఇక్కడ మూత్రం పోసిన వాడు గాడిద. ఇక్కడ చెత్త వేస్తే శిక్షార్హం.. అంటూ కొటేషన్లు, హెచ్చరిక బోర్డులు గమనించే ఉంటారు. ఎవరెన్ని కొటేషన్లు రాసినా.. అధికారులు ఎన్ని హెచ్చరికలు చేసినా కొంతమంది మాత్రం పద్ధతి మార్చుకోరు. పరిశుభ్రతతో పనిలేదు.. అధికారుల హెచ్చరికలతో అస్సలు అవసరం లేదు.. తమ పంథా తమదే..తమ పని తమదే. ఖాళీ స్థలం కనిపిస్తే చాలు.. చెత్త వేసేస్తూ ఉంటారు. ప్రభుత్వం ఇంటింటికీ చెత్త సేకరణ జరుపుతున్నా.. చెత్త కుండీలు ఏర్పాటు చేసినా క డా ఇలాంటి వారిలో మార్పులు ఆశించడం అత్యాశే అవుతోంది. కాలనీలలోని ఖాళీ స్థలాల్లో వ్యర్థాలు, చెత్తను పారబోస్తూ అపరిశుభ్ర వాతావరణానికి కారణమవుతున్నారు. అలాంటి చోట్ల అధికారులు బోర్డులు ఏర్పాటు చేసినప్పటికీ ఇలాంటి వారిలో ఎలాంటి మార్పూ లేదు.దీంతో ఈ సమస్యకు చెక్ పెట్టేందుకు గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ (జీవీఎంసీ) ఓ సరికొత్త ఆలోచన చేసింది. స్థానికుల సహకారంతో ఈ వినూత్న కార్యక్రమాన్ని అమలు చేస్తూ పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇస్తోంది. ఎక్కడైతే వ్యర్థాలను పారేస్తున్నారో అలాంటి ప్రదేశాలను గుర్తించి.. ఆ ప్రాంతాన్ని పరిశుభ్రం చేస్తున్నారు. ఆ తర్వాత దేవుడి ఫోటోలు పెట్టి.. ముగ్గులు వేస్తున్నారు. మరికొన్ని చోట్ల కుండీలలో మొక్కలు ఉంచుతున్నారు. ప్రయోగాత్మకంగా కొన్ని చోట్ల ఈ పద్ధతి అనుసరించగా సత్ఫలితాలు వచ్చాయి. అందుకే విశాఖపట్నం నగరం మొత్తం ఈ విధానం అనుసరించాలని జీవీఎంసీ ఆలోచనలు చేస్తోంది. దేవుడి ఫోటోలు పెట్టడం, ముగ్గులు పెట్టటంతో చెత్త వేసేవారిలో మార్పు వస్తోంది.

తమ చర్యలను విరమించుకుంటున్నారు. దీంతో విశాఖపట్నం మొత్తం ఈ కార్యక్రమం అమలు చేసేందుకు అధికారులు సన్నాహాలు చేస్తున్నారు.గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 18వవార్డులో ఉన్న ఎంవీపీ కాలనీ సెక్టార్?9లో ఇటీవల జీవీఎంసీ ఈ కార్యక్రమం నిర్వహించింది. పరిశుభ్రమైన, ఆరోగ్యకరమైన పరిసరాలను నిర్వహించడంపై స్థానికులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించింది. కార్పొరేటర్ గోలగాని మంగవేణి ప్రజలు తమ పరిసరాలను చెత్త లేకుండా ఉంచుకోవాలని కోరారుచెత్త వేసే ప్రాంతంలో శుభ్రం చేసి ముగ్గులు వేశారు.

అలాగే బహిరంగ ప్రదేశాల్లో వ్యర్థాలను పారేసే వారిపై కఠినమైన జరిమానాలు విధిస్తామని జీవీఎంసీ అధికారులు హెచ్చరిస్తున్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచిస్తున్నారు. అలా కాదని నిబంధనలు అతిక్రమించి చెత్త వేస్తే వేయి రూపాయలు జరిమానా విధిస్తామని హెచ్చరిస్తున్నారు.

# 2వేల 200 కిలోమీటర్లకు గ్రేటర్ హైదరాబాద్




**హైదరాబాద్,తెలంగాణ దిశ :** తెలంగాణ క్యాబినెట్ కీలక నిర్ణయం తీసుకుంది. జీహెచ్ఎంసీని విస్తరించేందుకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ఓఆర్ఆర్‌ను (ఔటర్ రింగ్ రోడ్) ఆనుకుని ఉన్న 27అర్బన్ లోకల్ బాడీలను (మున్సిపాలిటీలు, కార్పొరేషన్లు) జీహెచ్ఎంసీలో విలీనం చేయాలని నిర్ణయించింది. అందుకు అనుగుణంగా తెలంగాణ మునిసిపల్ యాక్ట్, జీహెచ్ఎంసీ యాక్ట్‌ను సవరణ చేయడానికి మంత్రివర్గం ఆమోదం తెలిపింది. అంతేకాకుండా రాష్ట్రంలో మరో కొత్తడిస్కం (మూడోది) ఏర్పాటునకు క్యాబినెట్ ఆమోదం తెలిపింది. కొత్త డిస్కం పరిధిలోకి ఇరిగేషన్ కనెక్షన్లు, హైదరాబాద్ మెట్రో వాటర్ సప్లయ్, వ్యవసాయ కనెక్షన్లు, మిషన్ భగీరథ కనెక్షన్స్ వస్తాయన్నారు.ఇక, ప్రతి కార్పొరేటర్ డివిజన్ కు రూ.2కోట్ల విడుదలకు కౌన్సిల్ నిర్ణయం తీసుకుంది. అటు 27 మున్సిపాలిటీ లు, కార్పొరేషన్లు ఉఊఓఅలో కలిపుతూ ప్రభుత్వం ప్రకటించిన నిర్ణయం జీహెచ్ఎంసీ కౌన్సిల్ ముందు పెట్టారు మేయర్. 2 కోట్ల వరకు పనులకు నిధులు మంజూరు చేయడం మంచి నిర్ణయం అని కార్పొరేటర్లు అన్నారు.2007 వరకు ఓఅఊ 173 చదరపు కిలోమీటర్లు ఉండేది. 2009కి ముందు 100 డివిజన్లు, 2009 తర్వాత 150 డివిజన్లు వచ్చాయి. 625 చదరపు కిలోమీటర్ల వరకు విస్తరించింది. ఇప్పుడు జీహెచ్ఎంసీ భారీగా విస్తరించనుంది. ఔటర్ రింగ్ రోడ్ వరకు విస్తరిస్తే 2వేల 200 చదరపు కిలోమీటర్ల వరకు విస్తరణ జరిగే అవకాశం ఉంది. దీంతో ఉఊఓఅలో డివిజన్లు భారీగా పెరగనున్నాయి.పెద్ద అంబర్ పేట్,జల్‌పల్లి, శంషాబాద్, తుర్కయంజాల్, మణికొండ, నార్సింగి, ఆదిభట్ల,తుక్కుగూడ, మేడ్చల్,నాగారం, దమ్మాయిగూడ, పోచారం, ఘట్‌కేసర్, గుండ్లపోచంపల్లి, తూంకుంట, కొంపల్లి, అమీన్‌పూర్, బడంగ్‌పేట్, బండ్లగూడ జాగీర్, మీర్‌పేట్, బోడుప్పల్, నిజాంపే ట్, దుండిగల్, బొల్లారం, తెల్లాపూర్, ఫిర్జాదిగూడ, జవహర్‌నగర్. ఈ విలీనం ద్వారా జీహెచ్ఎంసీ పరిధి, జనాభా భారీగా విస్తరిం చనుంది.ఇక రాష్ట్రంలో మూడో డిస్కం (విద్యుత్ పంపిణీ సంస్థ) ఏర్పాటు చేయాలని మంత్రివర్గం నిర్ణయించింది. ప్రస్తుతం ఉన్న టీజీఎస్‌పీడీసీఎల్, టీజీఎన్‌పీడీసీఎల్‌పై ఉన్న రూ. 59,671 కోట్ల నష్టాల భారాన్ని తగ్గించడానికి ఈ నిర్ణయం దోహదపడనుంది. వ్యవసాయానికి ఉచిత విద్యుత్, పేదలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ వంటి పథకాలు ప్రస్తుత డిస్కంల పరిధిలో ఉండగా.. మిషన్ భగీరథ, మెట్రో వాటర్ బోర్డులకు సంబంధించిన విద్యుత్ సరఫరాను కొత్త డిస్కం పరిధిలోకి తీసుకురానున్నారు.

# రామగుండంలో 800 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి ప్లాంటు ఏర్పాటుకు క్యాబినెట్ ఆమోదం

**శాసనసభ్యులు శ్రీ రాజ్ ఠాక ర్ మక్కాన్ సింగ్ కల సాకారం**

**వేలాదిమంది యువతకు ఉపాధి అవకాశాలు**

**గోదావరిఖనిలో కాంగ్రెస్ పార్టీ శ్రేణుల సంబరాలు**

**గోదావరిఖని,తెలంగాణ దిశ :** హైదరాబాదులో జరిగిన మంత్రివర్గ క్యాబినెట్ సమావేశ ంలో రామగుండంలో ఎనిమిది వందల మెగావాట్ల సామర్థ్యం కలిగిన కొత్త విద్యుత్ ప్లాంటు ఏర్పాటుకు గ్రీన్ సిగ్నల్ వచ్చింది. దీనితో రెండు సంవత్సరాలుగా ఎమ్మెల్యే శ్రీ రాజ్ ఠాక ర్ మక్కాన్ సింగ్ కల సాకారమైంది. తద్వారా పారిశ్రామిక ప్రాంతంలో అర్హత కలిగిన యువతకు ఉపాధి అవకాశాలు కలిగే అవకాశం ఉందని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా గోదావరిఖని పట్టణ చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీశ్రేణులు పెద్ద ఎత్తున సంబరాలు నిర్వహించారు. టపాసులు పేల్చి, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు బొంతల రాజేష్, దీటి బాలరాజు మాట్లాడుతూ గత రెండు సంవత్సరాలుగా రామగుండంలోని బి–పవర్ హౌస్ లో 800 మెగావాట్ల కొత్త విద్యుత్ ప్లాంటు ఏర్పాటు కోసం ఎమ్మెల్యే చేసిన ప్రయత్నం సాకారమైందని అన్నారు. రామగుండం కు భవిష్యత్తులో మహార్దశ ఉందని పేర్కొన్నారు. ఇటీవల 900 కోట్లతో నియోజకవర్గంలో ఎమ్మెల్యే సారథ్యంలో అన్ని విధాల అభివృద్ధి పనులు చేస్తున్నామని పేర్కొన్నారు. కొత్త విద్యుత్ ప్లాంటు పూర్తి అయితే స్థానికంగా ఉన్న యువతకు ఉపాధి అవకాశాలు వస్తాయన్నారు. గత బిఆర్ ఎస్ ప్రభుత్వం చేతగాని తనంతో ఈ ప్రాంతం అభివృద్ధికి నోచుకోలేదని పేర్కొన్నారు. చిల్లర మాటలతో ప్రజలను మభ్య పెట్టారని పేర్కొన్నారు. బీఆర్ఎస్, బిజెపి పార్టీలుఉనికి కోసం నిరసన కార్యక్రమాలు చేస్తున్నారని ఎద్దేవా చేశారు. ప్రజలే వారికి బుద్ధి చెప్తారని హితువు పలికారు. ఈ సందర్భంగా సీఎంరేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులతో పాటు స్థానిక మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు కు కి కృతజ్ఞతలు తెలిపారు.

## హస్తినపై మనస్సులో..

# అమరావతిలో తనువు

**ఏలూరు,తెలంగాణ దిశ :**డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణరాజు ఎమ్మెల్యే పదవి పట్ల సంతృప్తిగా లేరు. ఆయన చూపంతా హస్తినపైనే ఉంది. గత ఎన్నికల సమయంలో రఘురామ కృష్ణరాజు నరసాపురం పార్లమెంటు టిక్కెట్ కోసం చివర వరక ప్రయత్నించారు. అయితే అది బీజేపీ కోటాలోకి వెళ్లిపోవడంతో ఆయనకు ఎక్కడో ఒకచోట స్థానం కల్పించాలన్న ఉద్దేశ్యంతో ఉండి శాసనసభ నుంచి టీడీపీ పోటీ చేయించింది. గెలిచిన తర్వాత డిప్యూటీ స్పీకర్ పదవిని అప్పగించింది. కేబినెట్ ర్యాంకు పదవి అయినప్పటికీ ఆయన మనసంతా ఢిల్లీపైనే ఉంది. వచ్చే ఎన్నికల నాటికి తాను పార్లమె ంటు నియోజకవర్గం నుంచి పోటీ చేయాలని ఆయన భావిస్తున్నట్లే కనపడుతుంది. ఆయన తన సన్నిహితుల వద్ద చేస్తున్న వ్యాఖ్యలు క డా ఇలాగే ఉంటున్నాయి.ఆయన తన సన్నిహితుల వద్ద చేస్తున్న వ్యాఖ్యలు క డా ఇలాగే ఉంటున్నాయి. అయితే అప్పటికే ఉండి నియోజకవర్గానికి సిట్టింగ్ ఎమ్మెల్యేగా ఉన్న మంతెన రామరాజు ను ఒప్పించి రఘురామ కృష్ణరాజుకు టీడీపీ నాయకత్వం ఆ సీటును కేటాయించింది. మంతెన రామరాజుకు నామినేటెడ్ పోస్టు ఇచ్చింది. ఆయనను ఏపీఐఐసీ ఛైర్మన్ గా నియమించింది. అయితే అక్కడ జనసేన లో క డా కొంత అసంతృప్తి కనపడుతుంది. ఉండి నియోజకవర్గం తమకు కావాలని గత ఎన్నికల్లోనే జనసేన గట్టిగా పోరాడింది. అయితే రఘురామ కృష్ణరాజు కోసమే కాకుండా,టీడీపీ సిట్టింగ్ సీటు కావడంతో జనసేకు ఇవ్వలేదు. పదవి దక్కకపోవడంతో ఆయన అసంతృప్తిగా ఉన్నారని సమాచారం. నాగరాజు శెట్టి బలిజ సామాజికవర్గం నేత కావడంతో ఆయన తన అసంతృప్తిని సన్నిహితుల ముందు వెళ్లగక్కుతున్నారట.మరొకవైపు డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణరాజు మాత్రం వచ్చే ఎన్నికల్లో ఉండి నుంచి పోటీ చేయడానికి పెద్దగా ఇష్టపడటం లేదు. రఘురామ కృష్ణరాజుకు రాష్ట్ర రాజకీయాల కంటే ఢిల్లీలో ఉండటమే ఎక్కువగా ఇష్టపడతారు.

# చలికాలంలో ఆరోగ్య రక్షణ ఇలా



చలికాలంలో పిల్లల నుంచి పెద్దల వరక అందరికీ అనారోగ్య సమస్యలు వస్తూనే ఉంటాయి. ఎక్కువగా దగ్గు, జ్వరం, జలుబు వంటివి పీడిస్తుంటాయి. ఈకాలంలో వైరస్, బ్యాక్టీరియా సులభంగా వ్యాప్తిచెందుతాయి. చిన్న పిల్లలు జబ్బుల బారినపడుతుంటారు. ఈ క్రమంలో పిల్లల ఆరోగ్యంపై తల్లిదండ్రులు ప్రధానంగా కేంద్రీకరించాలి. రోగనిరోధక శక్తి తక్కువగా ఉండే పిల్లల ఆరోగ్యంపై ఈ కాలంలో ప్రత్యేక శ్రద్ధఅవసరం.

దుస్తులు : సీజన్ మారినప్పుడు వాతావరణంలో వచ్చే మార్పులు పిల్లలకు ఇబ్బంది కలిగిస్తాయి. పిల్లల ముఖం, శరీరంపై సూక్ష్మక్రిములు దాడి చేస్తాయి. అందువల్ల పిల్లలకు డ్రెస్ విషయంలో ఎక్కువ జాగ్రత్తలు తీసుకోవాలి. ముఖం, శరీరం మొత్తం కప్పి ఉంచే డ్రెస్ వెయ్యాలి. చలి తగలకుండా.. వెచ్చదనం ఉండేలా చెయ్యాలి. ఫుల్ స్లీవ్స్, మంకీ క్యాప్స్, ఫుల్ లెంగ్త్ పాంట్స్ వాడాలి.

పరిశుభ్రత : పిల్లల గది, ఆడుకునే ప్రదేశాలు, చదువుకునే ప్రదేశం అన్నీ పరిశుభ్రంగా ఉండేలా చూడాలి. పిల్లలు ఎక్కువగా ఇండోర్స్‌లోనే ఉంటారు కాబట్టి.. ప్రతి రోజూ ఇల్లు పరిశుభ్రంగా ఉంచాలి. పిల్లలకు వాడే బట్టలు, సాక్స్, స్కూల్ బ్యాగ్స్, బొమ్మలు అన్నీ పొడిగా, శుభ్రంగా ఉండాలి. పిల్లల రోగ నిరోధకశక్తి బలంగా ఉండాలి. తినడానికి ముందు తరువాత చేతి పరిశుభ్రతను పాటించేలా చూడాలి. పిల్లల పరిసరాలు, వస్తువులను ఎల్లప్పుడూ శుభ్రంగా ఉండేలా చూడాలి.

సరైన ఆహారం : పిల్లలు తినే ఆహారంపైనే వారి ఇమ్యూనిటీ ఆధారపడి ఉంటుంది. అందువల్ల వ్యాధి నిరోధక శక్తిని పెంచే ఆహారం ఎక్కువగా ఇవ్వాలి. పాలు, పండ్లు, గుడ్లు, క రగాయలు, ఆకుక రలను ఎక్కువగా ఇవ్వాలి.

నీరు : చలికాలంలో చర్మం త్వరగా పొడిబారిపోతుంది. అందువల్ల పిల్లలతో నీరు బాగా తాగిస్తూ ఉండాలి. నీరు చర్మాన్ని తేమగా ఉంచి.. బ్యాక్టీరియాతో పోరాడేలా చేస్తుంది. నీటి వల్ల శరీరం.. విష వ్యర్థాలను బయటకు పంపేందుకు వీలవుతుంది.

నిద్ర : చలికాలంలో పిల్లలు బాగా నిద్రపోయేలా చెయ్యాలి. తద్వారా వారి ఇమ్యూనిటీ బాగా పెరుగుతుంది. శారీరకంగా క డా పిల్లలు ఎదిగేందుకు నిద్ర చాలా అవసరం. రోజూ కనీసం 7 గంటలైనా పడుకునేలా చెయ్యండి.

టీకాలు వేయించాలి: ఇన్‌ఫ్లుయెంజా వ్యాక్సిన్‌తో పిల్లలకు దగ్గు, జలుబు, జ్వరం రాకుండా ఉంటుంది. వీటిని ఏడాది పిల్లలకు రెండుసార్లు వేస్తారు. ఆ తర్వాత ఐదేళ్ల వరకు ఏటేటా ఒక్కొక్కటి చొప్పున తీసుకోవాలి. సీజనల్ టీకాలు వేయించాలి. చిన్నపిల్లలు ఉండే గదులను పరిశుభ్రంగా ఉంచాలి. చల్లటి వాతావరణంలో అనేక వైరస్‌లు విజృంభిస్తాయి. పిల్లలు పాఠశాల నుంచి వచ్చిన తర్వాత అల్పాహారం తీసుకునే ముందు చేతులు, కాళ్లు బాగా కడగాలి. విటమిన్ సి, ఐరన్, జింక్ వంటి మినరల్స్ అధికంగా ఉన్న ఆహారాన్ని అందిస్తే నిరోధక శక్తి పెంపొందుతుంది. పండ్లు, క రగాయలు, గోధుమలు, నాటు గుడ్లు వంటివి ఇందులో చేర్చాలి.

చలి కాలంలో శరీరానికి చెమట ఎక్కువగా పట్టనందున పిల్లలు తక్కువ నీరు తాగుతుంటారు. వీలైనంత వరకు అవసరమైనంత గోరువెచ్చని నీరు అందించాలి.

చల్లని గాలులతో పిల్లలకు జ్వరంతోపాటు శ్వాసకోస సంబంధిత వ్యాధులు వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. ఒక్కోసారి జలుబు అధికమైతే పిల్లలకు ఆయాసం రావొచ్చు. ఇలాంటి సందర్భాల్లో వెంటనే వైద్యులను సంప్రదించాలి. సాధారణంగా జబ్బు చేసిన ప్రతిసారీ వారికి యాంటీబయాటిక్ ఇస్తుంటారు. జలుబు, దగ్గుకు సొంతంగా ఔషధాలు వేస్తుంటారు. ఇలా ప్రతిసారీ ఇవ్వడంతో సహజమైన రోగ నిరోధక శక్తి తగ్గిపోతుంది. సకాలంలో వైద్యులను సంప్రదించి తగిన వైద్యం అందించాలి.

వ్యాయామం: పిల్లలు బయటికి వెళ్లి సూర్యకాంతిలో ఆడుకునేలా ప్రోత్సహించాలి. రెగ్యులర్ వ్యాయామం పిల్లల పూర్తి ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది.

సీజనల్ మార్పులతో: ఉదయం చలి కారణంగా ఇంటి నుంచి బయట అడుగు పెట్టాలని అనిపించదు. దీనినే సీజనల్ ఎఫెక్టివ్ డిజార్డర్ అని క డా అంటారు. రోజులో ఎక్కువ భాగం నీరసంగా, విచారంగా లేదా నిరుత్సాహంగా అనిపిస్తుంది. ఒకప్పుడు ఆనందించిన కార్యకలాపాలపై ఆసక్తి కోల్పోతారు. అతిగా నిద్రపోతారు.

ఒంటి నొప్పులే అధికమే: ఉదయాన్నే ఒళ్లంతా నొప్పులతో నిద్రలేవడానికి చాలా మందికి ఇబ్బందిగా ఉంటుంది. కొందరైతే కీళ్ల నొప్పులతో లేచి నడవలేని పరిస్థితి ఉంటుంది. అందుకే శీతాకాలంలో శరీరాన్ని వీలైనంత వెచ్చగా ఉంచుకోవాలి. చలికాలంలో ఒళ్లు నొప్పులు మరింతగా బయటపడతాయి. అలాంటప్పుడు కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి.

కీళ్లపై ఒత్తిడి : చలి పెరిగే కొద్దీ, వాతావరణ పీడనం తగ్గుతుంటుంది. ఈ పీడన మార్పు వల్ల కీళ్ల చుట్టూ ఉన్న కండరాలు, స్నాయువులు, లిగమెంట్లు కొద్దిగా ఉబ్బుతుంటాయి. దీని కారణంగా కీళ్లపై ఒత్తిడి పెరగడం వల్ల నొప్పి, పట్టేసినట్టు అనిపిస్తుంది. ఆర్థరైటిస్ వంటి సమస్యలు ఉన్నవారికి ఈ నొప్పి ఎక్కువగా ఉంటుంది. వాతావరణ పీడనంలో మార్పులు మైగ్రేన్లు, రుమటాయిడ్ ఆర్థరైటిస్, ఫైబ్రోమైయాల్జియా, ఆస్టియో ఆర్థరైటిస్–ప్రేరిత నొప్పి, వెన్నునొప్పి, న్యూరోపతిక్ నొప్పి వంటి వివిధ రకాల నొప్పికి కారణమవుతాయి. నొప్పులు ఎక్కువగా ఉంటే డాక్టరును సంప్రదించాలి.

జాగ్రత్తలివే: రాత్రి వేళ చల్లని గాలులు గదిలోకి రాకుండా చూసుకోవాలి. బయట చలిగా ఉన్న సమయంలో పిల్లలను ఎక్కువ సమయం బయట గడపకుండా జాగ్రత్తలు వహించాలి.

వెచ్చగా ఉండేందుకు మందంగా ఉండే దుస్తులు లేదా స్వెట్టర్లు ధరింపజేయాలి. తలకు మఫ్లర్ (టోపీ), చేతులకు గ్లౌజులు, పాదాలకు సాక్స్ వంటి అదనపు రక్షణ దుస్తులు ధరించాలి.

చలికాలంలో ముఖం, చేతులువబ, పాదాలు, మడమలు పగిలిపోవడం సాధారణం. తల స్నానానికి ముందు నూనె రాసి కాసేపు ఉంచిన తర్వాత స్నానం చేయించాలి. స్నానం వేడి నీటితో చేయించాలి. ఆ తర్వాత పొడిగా ఉండే దుస్తులను వేయాలి.

# జాతీయ పోటీలకు ఎంపికైనా పెద్దపెల్లి కరాటే క్రీడకారులు

**రాష్ట్ర స్థాయిలో ముగ్గురికి బంగారు పథకాలు**



రామగుండం: తెలంగాణ రాష్ట్రం ప్రభుత్వం ప్రతిష్టాత్మ కంగా నిర్వహిస్తున్న స్కూల్ గెమ్స్ ఆఫ్ ఫెడరల్ రాష్ట్ర స్థాయి కరాటే పోటీల్లో పెద్దపల్లి జిల్లా కరాటే క్రీడకారులు అత్యంత ప్రతిభ కనబర్చారు. వికారాబాద్ జిల్లా కేంద్రంలో అండర్ 14 విభాగంలో 23,24 తేదిల్లో జరిగిన రాష్ట్ర స్థాయి సెలెక్షన్ లో పెద్దపల్లి జిల్లా గోదావరిఖని పారిశ్రామిక ప్రాంతానికి చెందిన ఎం.ముక్తిశ్రీ, సునీ హసుల్తానా, పవన్ కుమార్ బంగారు పథకాలు సాధించారు.–26హేమలత మహాజీ,–20 బాలుర విభాగంలో బి శ్రీమన్ కాంస్య పతకం సాధించారు. డిసెంబర్ 14 నుండి 19 వరకు మధ్యప్రదేశ్ ఇండోర్ లో స్కూల్ గెమ్స్ ఫెడరేషన్ ఇండియా జాతీయ పోటీలకు ముగ్గురు క్రీడాకారులు ఎంపికైయ్యారు. రాష్ట్ర స్థాయిలో బంగారు పథకాలు సాధించి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైనా క్రీడాకారులను జపాన్ షటోరియో కరాటే స్కూల్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు తగరపు శంకర్,రాష్ట్ర కార్యదర్శి, ఏం రమేష్, కోశాధికారి, శ్రీనివాస్ యాదవ్,జపాన్ సిటోరియో కరాటే స్కూల్ గౌరవ అధ్యక్షులు రాజ్ కుమార్ ,స్పందన క్లబ్ సెక్రటరీ డాక్టర్ కే నరేంద్ర సోనీ,స్పోర్ట్స్ కౌన్సిల్ సెక్రటరీ గణేష్ రాజ్, సీనియర్ ఇన్స్ట్రక్టర్స్ ఎస్ శ్రీనివాస్, బి పరమేష్, శ్రావణ్ కుమార్ పటేల్, రోహిత్ కుమార్, నిదేశ్ కుమార్, శైలజ, సంజన, అభిజ్ఞ, శుభ శ్రీ, మరియు తల్లిదండ్రులు ప్రత్యేకమైన అభినందనలు తెలిపారు.

## సంక్రాంతి వరకు ఆప్కో వస్త్రాలపై రిబేటు

అమరావతి: రాష్ట్ర ప్రజలకు ఆప్కో షోరూమ్‌లలో చేనేత వస్త్రాలపై 40 శాతం రాయితీని సంక్రాంతి వరక అమలు చేయనున్నట్లు చేనేత, జౌళిశాఖ మంత్రి ఎస్‌సవిత తెలిపారు. పండగల నేపథ్యంలో ప్రవేశపెట్టిన రాయితీని ప్రజలు, వినియోగదారుల నుంచి వచ్చిన స్పందన నేపథ్యంలో సక్రాంతి వరక కొనసాగించాలని నిర్ణయించినట్లు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రాయితీ అమ్మకాలతో ప్రజలకు చేనేత వస్త్రాలను మరింత చేరువ చేసే అవకాశం కలుగుతుందన్నారు. అలాగే వస్త్రాల విక్రయాల పెరుగుదలతో నేతన్నలకు ఆర్థిక భరోసాతో క డిన ఉపాధి లభిస్తుందని తెలిపారు. రాయితీ ఇవ్వడానికి ముందు రాష్ట్ర వ్యాప్తంగా ఆప్కో షోరూమ్‌లలో రోజుకు సరాసరి రూ.3 లక్షలు చొప్పున విక్రయాలు జరిగేవని, రాయితీ ఇవ్వడంతో ప్రస్తుతం రూ.9 లక్షలకు పెరిగినట్లు మంత్రి పేర్కొన్నారు.

# జంతు సంబంధ పాలను తాగలేరా..?



పాలను తాగడం వల్ల ఎన్ని ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయో అందరికీ తెలిసిందే. పాలలో మన శరీరానికి కావల్సిన దాదాపు అన్ని పోషకాలు ఉంటాయి. అందుకనే పాలను సంపూర్ణ పౌష్టికాహారంగా పిలుస్తారు. చిన్నారులకు పోషణ లభించాలంటే కచ్చితంగా పాలను తాగించాల్సి ఉంటుంది. దీంతో వారిలో ఎదుగుదల సరిగ్గా ఉంటుంది. ఇక పెద్దలు క డా కొవ్వు తీసిన పాలను తాగడం వల్ల అనేక లాభాలను పొందవచ్చు. అయితే పాలలో లాక్టోజ్ అనే సమ్మేళనం ఉంటుంది. ఇది అందరికీ పడదు. అందువల్ల పాలను తాగితే కొందరికి పడవు. అలర్జీలు వస్తాయి. అయితే అలాంటి వారు వృక్ష సంబంధ పదార్థాలతో తయారు చేసిన పాలను తాగవచ్చు. సాధారణ పాలకు ప్రత్యామ్నాయంగా ఇవి పనిచేస్తాయి. సాధారణ పాలలో ఉండే పోషకాలు అన్నీ ఈ పాలలోనూ ఉంటాయి. ముఖ్యంగా వృక్ష సంబంధ పాలలో లాక్టోజ్ ఉండదు. ఫలితంగా ఈ పాలను ఎవరైనా తాగవచ్చు. పాలు అంటే అలర్జీ ఉన్నవారు వృక్ష సంబంధమైన పాలను తాగుతుంటే పోషకాలను పొందవచ్చు. అలర్జీలు రావు. వృక్ష సంబంధమైన పాలలో పలు రకాలు క డా ఉన్నాయి.

**బాదంపాలు..:** వృక్ష సంబంధమైన పాల విషయానికి వస్తే బాదంపాలను మొదటి స్థానంలో ఉంటాయని చెప్పవచ్చు. మార్కెట్‌లో మనకు బాదంపాలు లభిస్తాయి. కానీ వీటిలో చక్కెర అధికంగా ఉంటుంది. కనుక బాదంపాలను మనం ఇంట్లోనే సులభంగా తయారు చేసి తాగవచ్చు. సాధారణ పాలు అంటే ఇష్టం లేని వారు లేదా ఆ పాలు పడని వారు బాదంపాలను తాగవచ్చు. బాదంపప్పులను నీటిలో నానబెట్టి పొట్టు తీసి వాటిలో నీళ్లు పోసి మిక్సీ పట్టాలి. అనంతరం వడకట్టాలి. దీంతో బాదంపాలు రెడీ అవుతాయి. ఈ పాలలో అవసరం అనుకుంటే కాస్త తేనె వేసి తాగవచ్చు. బాదంపప్పులో అనేక పోషకాలు ఉంటాయి. ముఖ్యంగా విటమిన్ ఇ, మెగ్నిషియంతోపాటు ఆరోగ్యకరమైన కొవ్వులు ఉంటాయి.

## అవి ఇష్టం లేదా..? అయితే వృక్ష సంబంధ పాలను తాగండి..!

అందువల్ల బాదంపాలను తాగితే మనకు ఎంతగానో మేలు జరుగుతుంది.

**సోయాబీన్స్ పాలు..:** సోయాబీన్స్‌తోనూ పాలను తయారు చేసి తాగవచ్చు. సోయాపాలు క డా మనకు మార్కెట్‌లో లభిస్తాయి. కానీ వీటిని క డా ఇంట్లోనే తయారు చేసి తాగితే మంచిది. ఈ పాలలో ప్రోటీన్లు, ఐరన్, క్యాల్షియం సమృద్ధిగా ఉంటాయి. ఇవి మనకు పోషణను అందిస్తాయి.

శరీరాన్ని శక్తివంతంగా మారుస్తాయి. ఈ పాలను మనం వంటల్లో క డా ఉపయోగించవచ్చు. అలాగే కొబ్బరితో పాలను తయారు చేసి క డా తాగవచ్చు. ఇందుకు గాను పచ్చి కొబ్బరిని ఉపయోగించాల్సి ఉంటుంది. కొబ్బరిలో మన శరీరానికి ఉపయోగపడే అనేక పోషకాలు ఉంటాయి. ముఖ్యంగా పొటాషియం, మాంగనీస్ ఉంటాయి. ఇవి మనకు రోగాలు రాకుండా రక్షిస్తాయి.

**ఓట్స్ పాలు..:** గుండె ఆరోగ్యాన్ని మెరుగు పరచడంలో, హార్ట్ ఎటాక్ రాకుండా చూడడంలో ఓట్స్ ఎంతగానో సహాయ పడతాయి. అయితే వీటితోనూ పాలను తయారు చేసి తాగవచ్చు. ఓట్స్‌లోనూ అనేక పోషకాలు ఉంటాయి. ముఖ్యంగా అనేక బి విటమిన్లతోపాటు ఫైబర్, ఐరన్ సమృద్ధిగా ఉంటాయి. ఓట్స్‌ను తీసుకుంటే గుండె ఆరోగ్యంగా ఉంటుంది. జీర్ణ వ్యవస్థ పనితీరు మెరుగు పడుతుంది. అలాగే రక్తం తయారవుతుంది. రక్తహీనత నుంచి బయట పడవచ్చు. ఇక జీడిపప్పుతోనూ పాలను తయారు చేసి తాగవచ్చు. ఈ పాలలో జింక్, మెగ్నిషియం సమృద్ధిగా ఉంటాయి. ఈ పాలను సూప్‌లు, స్మూతీలు, కాఫీలో క డా ఉపయోగించవచ్చు. అలాగే బియ్యంతోనూ పాలను తయారు చేసి తాగవచ్చు. వీటిల్లో పిండి పదార్థాలు, పలు రకాల బి విటమిన్లు ఉంటాయి. ఇలా జంతువులు పాలు పడని వారు లేదా ఆ పాలు అంటే ఇష్టం లేని వారు వృక్ష సంబంధ పదార్థాలతో చేసిన పాలను ప్రత్యామ్నాయంగా తాగవచ్చు. ఈ పాలతోనూ అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు.

# చిక్కుల్లో చిన్నారి కళ్లు



ఇప్పటితరం పిల్లలకు కళ్లద్దాలు త్వరగా వచ్చేస్తున్నాయి. వయసు పెరిగే కొద్దీ అద్దాల వాడకం సహజమే. కానీ, చిన్నతనంలోనే మందపాటి అద్దాలు వాడాల్సి రావడం ఆలోచించాల్సిన విషయం. ఈ పరిస్థితికి ఎన్నో కారణాలు కనిపిస్తాయి. స్క్రీన్లకు అతుక్కుపోవడం: ఇప్పటి పిల్లలు మొబైల్ ఫోన్లు, ల్యాప్‌టాప్, టీవీలకు తమ కళ్లు అప్పగించేస్తున్నారు. వీటి తెరల నుంచి వచ్చే నీలపు కాంతి కళ్లను దెబ్బతీస్తుంది. కంటిచూపును తగ్గిస్తుంది.ఆటలు లేని జీవితం: ఆరు బయట ఆడుకోవడం వల్ల సహజ కాంతి అందేది. అది కళ్లను ఆరోగ్యంగా ఉంచేది. ఈ తరం పిల్లలేమో ఇంటి గోడలకే పరిమితమై పోతున్నారు. దీంతో కళ్ల కండరాలు బలహీనపడి పోతున్నాయి.


చెడు తిళ్లు: కళ్లు ఆరోగ్యంగా ఉండాలంటే ఎ, సి, ఇ విటమిన్లు తప్పనిసరి. ఆకుక రలు, క్యారెట్, టమాటా, నారింజతోపాటు రకరకాల గింజలు కళ్లకు మంచి చేస్తాయి. ఇప్పటి పిల్లలు జంక్‌ఫుడ్ వెంట పరిగెడుతున్నారు. కంటిచూపు తగ్గడానికి పోషకాహారం తినకపోవడమూ ఓ కారణమే.

చదవడంలో ఇబ్బందులు: తక్కువ కాంతిలో, సరిగ్గా క ర్చోకుండా, పుస్తకాలను కళ్లకు బాగా దగ్గరగా పెట్టుకుని చదవడం లాంటి పొరపాట్లు క డా కళ్ల ఆరోగ్యం మీద దుష్ప్రభావం చూపుతున్నాయి.

పరిష్కారాలివి: పిల్లలను స్మార్ట్‌ఫోన్లు, ల్యాప్‌టాప్‌లకు దూరంగా ఉంచాలి. తప్పనిసరిగా స్క్రీన్ చూడాల్సి వస్తే 20 20 20 నియమాన్ని పాటించాలి. అంటే ప్రతి 20 నిమిషాలకోసారి 20 అడుగుల దూరాన్ని ఓ 20 సెకండ్లపాటు చూడాలి.పిల్లలను ఆరుబయట ఆడుకోనివ్వాలి. సహజ కాంతిలో గడిపితే కళ్లు ఆరోగ్యంగా ఉంటాయి. క్యారెట్లు, పాలక ర, టమాటా, చిలగడదుంప, బాదం, వాల్‌నట్స్ మొదలైన వాటితో క డిన పోషకాహారం పిల్లలకు తినిపించాలి.కంటికి సంబంధించిన వ్యాయామాలు చేయించాలి. కళ్లను వృత్తాకారంలో తిప్పుతూ ఉండమనాలి.

# ఉల్లికాడలతో సూప్ తయారు చేసి తాగితే..

## ఎన్ని ప్రయోజనాలు కలుగుతాయంటే.. ఆశ్చర్యపోతారు..!




ఉల్లికాడలు మనకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటాయి. కానీ వీటిని చాలా మంది అంతగా వాడరు. ఉల్లికాడలను కొందరు క రల్లో వేస్తుంటారు. అయితే ఆరోగ్య ప్రయోజనాల విషయానికి వస్తే ఇవి అనేక లాభాలను అందిస్తాయి. ఉల్లికాడల్లో మన శరీరానికి ఉపయోగపడే అనేక పోషకాలు ఉంటాయి. ఉల్లికాడలను తరచూ ఆహారంలో భాగం చేసుకున్నా లేదా ఉల్లికాడలతో జ్యూస్ తయారు చేసి రోజూ 30 ఎంఎల్ మోతాదులో సేవిస్తున్నా ఎంతో ప్రయోజనం కలుగుతుందని ఆయుర్వేద వైద్యులు చెబుతున్నారు. ఉల్లికాడల్లో కెమోఫెరాల్ అనే సమ్మేళనం ఉంటుంది. ఇది ఒక ఫ్లేవనాయిడ్. రక్తనాళాలపై పడే ఒత్తిడిని తగ్గిస్తుంది. రక్తం సాఫీగా ప్రసారం అయ్యేట్లు చేస్తుంది. దీంతో హైబీపీ తగ్గుతుంది. గుండె ఆరోగ్యంగా ఉంటుంది. హార్ట్ ఎటాక్ రాకుండా చూస్తుంది.

బీపీ నియంత్రణలో..: ఉల్లికాడలను తరచూ తీసుకుంటే హైబీపీ నియంత్రణలో ఉంటుంది. వీటిల్లో క్యాల్షియం అధికంగా ఉంటుంది. కనుక వీటిని తరచూ తింటే ఎముకలు దృఢంగా మారి, ఆరోగ్యంగా ఉంటాయి. వయస్సు మీద పడడం వల్ల వచ్చే ఆస్టియోపోరోసిస్ వంటి ఎముకల వ్యాధులు రాకుండా చూస్తాయి. ఉల్లికాడల్లో ఉండే ఫోలేట్లు గుండె జబ్బులు రాకుండా రక్షిస్తాయి. ఉల్లికాడలను తరచూ తింటే కొలెస్ట్రాల్ లెవల్స్ తగ్గుతాయి. గుండె ఆరోగ్యంగా ఉంటుంది. హార్ట్ ఎటాక్ రాదు. ఉల్లికాడల్లో క్రోమియం అధికంగా ఉంటుంది. కాబట్టి తరచూ వీటిని తింటే షుగర్ లెవల్స్ కంట్రోల్ అవుతాయి. డయాబెటిస్ నియంత్రణలో ఉంటుంది. మధుమేహం ఉన్నవారికి ఉల్లికాడలు ఎంతో మేలు చేస్తాయి. రోజూ వీటి జ్యూస్‌ను సేవిస్తుంటే షుగర్‌ను అదుపులో ఉంచుకోవచ్చు.

దగ్గు, జలుబు, జ్వరం తగ్గుతాయి..: దగ్గు, జలుబు, జ్వరం వంటి అనారోగ్య సమస్యలు ఉన్నవారు ఉల్లికాడలతో తయారు చేసే సూప్‌ను తాగుతుంటే త్వరగా కోలుకుంటారు. ఆయా సమస్యల నుంచి సత్వరమే ఉపశమనం లభిస్తుంది. ఉల్లికాడల్లో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది జీర్ణ సమస్యలను తగ్గిస్తుంది. తిన్న ఆహారం సులభంగా జీర్ణం అయ్యేలా చేస్తుంది. దీంతో గ్యాస్, అసిడిటీ, మలబద్దకం నుంచి బయట పడవచ్చు. మనం తిన్న ఆహారంలో ఉండే పోషకాలను క డా శరీరం సరిగ్గా శోషించుకుంటుంది. ఉల్లికాడల్లో విటమిన్ సి అధికంగా ఉంటుంది. ఇది రోగ నిరోధక శక్తిని పెంచుతుంది. దీంతో రోగాల నుంచి శరీరానికి రక్షణ లభిస్తుంది. అలాగే ఉల్లికాడలను తినడం వల్ల పెద్ద పేగు క్యాన్సర్ రాదని సైంటిస్టుల పరిశోధనల్లో వెల్లడైంది.

క్యాన్సర్ రానీయవు..: ఉల్లికాడల్లో పెక్టిన్ అధికంగా ఉంటుంది. ఇది పెద్ద పేగు క్యాన్సర్ వచ్చే అవకాశాలను గణనీయంగా తగ్గిస్తుంది. కీళ్లనొప్పులు, ఉబ్బసం వంటి సమస్యలు ఉన్నవారు ఉల్లికాడలతో సూప్‌ను తయారు చేసి రోజూ తాగుతుంటే ఆయా సమస్యల నుంచి బయట పడవచ్చు. ఉల్లికాడల్లో క్వర్సెటిన్ అధికంగా ఉంటుంది. ఇది సహజసిద్ధమైన పెయిన్ కిల్లర్‌గా పనిచేస్తుంది. దీంతో కీళ్ల నొప్పులు, వాపులు తగ్గుతాయి. అలాగే అధికంగా బరువు ఉన్నవారు ఉల్లికాడలతో సూప్‌ను తయారు చేసి రోజూ తాగుతుంటే శరీరంలోని కొవ్వు కరుగుతుంది. అధిక బరువు తగ్గుతారు. ఇలా ఉల్లికాడలు మనకు అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తాయి.

# అతి చల్లని నీరు అనారోగ్యదాయకం!



ఎండల్లో చాలామంది చల్లని నీరు తాగడానికే ఇష్టపడతారు. అయితే ఈ రోజుల్లో అందరూ అతి చల్లటి నీటి కోసం ఫ్రిజ్‌లో భద్రపర్చిన నీళ్లనే ఎక్కువగా ఎంచుకుంటారు. ఇది బాగా చల్లగా ఉండడం వల్ల ఆరోగ్యాన్ని చాలా దెబ్బ తీస్తుందని నిపుణులు చెబుతున్నారు.

మలబద్ధకం : ఫ్రిజ్ నీరు తాగడం వల్ల మలబద్ధక సమస్య వస్తుంది. ఎండ నుండి నీడకు వచ్చిన వెంటనే ఈ నీరు తాగినప్పుడు పేగులు కుంచించుకుపోతాయి. పొత్తికడుపు నొప్పి ఏర్పడుతుంది. తద్వారా మలబద్ధకం, జీర్ణ సమస్యలు తలెత్తవచ్చు. గుండె వేగంపై ప్రభావం : వేసవి కాలంలో ఫ్రిజ్ నీటిని ఎక్కువగా తాగడం వల్ల హృదయ స్పందన రేటు తగ్గుతుంది. ఇది గుండెపోటుకు క డా కారణం కావచ్చు. చల్లటి నీరు తాగడం వల్ల జీర్ణవ్యవస్థపై క డా చెడు ప్రభావం పడుతుంది. తలనొప్పి రావొచ్చు : ఫ్రిజ్ నీరు ఎక్కువసార్లు తాగడం వల్ల బ్రెయిన్ ఫ్రీజ్ సమస్య క డా వస్తుంది. ఈ నీరు నరాల్లోకి చేరిన వెంటనే మెదడుకు సందేశాలు పంపుతుందని పలు అధ్యయనాల్లో వెల్లడైంది. ఇది తలనొప్పి సమస్యను కలిగిస్తుంది.

శక్తి తగ్గుతుంది : ఫ్రిజ్ నీరు తాగడం వల్ల జీవక్రియ వ్యవస్థ మం దగించి, కొవ్వునుసరిగ్గా విడుదలచేయలేరు. కొన్నిసార్లుఇది బలహీ నత, అలసటను క డా కలిగిస్తుంది. కాబట్టి ఫ్రిజ్‌లో చల్లబడిన నీటి కంటే మట్టి కుండల్లో చల్లబడిన నీటిని తాగడం మంచిది.

# బాల్యంలోనే.. ఆర్థిక అక్షరాస్యత




నేటితరం తల్లిదండ్రులు.. పిల్లలకు డబ్బు విలువ తెలియకుండా పెంచుతున్నారు. ముఖ్యంగా.. మధ్యతరగతి, ఎగువ మధ్యతరగతి వాళ్లే ఈ ట్రెండ్‌ను ఎక్కువగా ఫాలో అవుతున్నారు. అయితే, ఇలా పిల్లలకు డబ్బు విలువ తెలియకుండా పెంచడం ఏమాత్రం మంచిదికాదని ఆర్థిక నిపుణులు అంటున్నారు. పిల్లలకు బాల్యంనుంచే ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన పెంచాలని సూచిస్తున్నారు. లేకుంటే.. భవిష్యత్తులో దుబారాకు మారుపేరుగా నిలుస్తారని హెచ్చరిస్తున్నారు.

పిల్లలకు అడిగినంత కాకుండా.. తక్కువ పాకెట్ మనీ ఇవ్వండి. ఎక్కువ కావాలంటే.. ఇంటిపనులు చేసి సంపాదించుకోవాలని చెప్పండి. ఇలా చేయడం వల్ల పిల్లలు ఇంటి పనులు నేర్చుకుంటారు. డబ్బును పొదుపు చేయడం అలవాటు చేసుకుంటారు. వారికి పని విలువ, డబ్బు విలువ తెలియడంతోపాటు, క్రమశిక్షణ క డా అలవడుతుంది. కాబట్టి, పిల్లలకు చిన్నతనం నుంచే పనులు చేయడం నేర్పించాలి. డబ్బు సంపాదించడం ఎంత కష్టమో వాళ్లకు అర్థమయ్యేలా చూడాలి. పిల్లలకు మామూలు కిడ్డీ బ్యాంకులకు బదులుగా.. గ్లాసుతో తయారైన కిడ్డీ బ్యాంకులను ఇవ్వండి. అందులో జమచేసే డబ్బులు రోజురోజుక పెరుగుతూ వారికి కనిపిస్తుంటే.. వారిలోనూ డబ్బులు ఇంకాఇంకా పొదుపు చేయాలన్న ఆసక్తి పెరుగుతుంది. మీ నెలవారీ ఖర్చులు, ఇంటి బడ్జెట్ గురించి పిల్లలకు చెప్పండి. మీ సంపాదన, ఖర్చులు, పొదుపు.. ఇలా అన్ని విషయాలను వారితో పంచుకోండి. దీనివల్ల మీ ఆదాయానికి తగ్గట్టుగానే ఖర్చు చేయడం అలవాటుగా మార్చుకుంటారు.

డబ్బులను ఖర్చు పెట్టేముందు.. ఒకటికి రెండుసార్లు ఆలోచించుకునేలా పిల్లలకు మార్గనిర్దేశం చేయండి.

# రోజూ రన్నింగ్ లేదా వాకింగ్ చేస్తున్నారా..?



ఆరోగ్యంగా ఉండాలంటే వేళకు నిద్రించడం మాత్రమే కాదు, సరైన ఆహారాన్ని క డా తీసుకోవాలి. రోజూ వ్యాయామం క డా చేయాలి. ఈ క్రమంలోనే డబ్బులు ఖర్చు పెట్టి ఖరీదైన జిమ్‌లకు వెళ్లడం ఇష్టం లేని వారు తమకు ఉన్న స్థలంలో లేదా పార్కులు, రహదారులపై ఉదయం, సాయంత్రం వేళల్లో వాకింగ్, రన్నింగ్, జాగింగ్ వంటివి చేస్తుంటారు. వాకింగ్, రన్నింగ్ తదితర వ్యాయామాలకు ఎలాంటి ఖర్చు చేయాల్సిన పనిలేదు. ఎవరైనా సరే ఈ వ్యాయామాలను సులభంగా చేయవచ్చు. వీటి వల్ల శరీరం ఫిట్‌గా ఉండడమే కాదు, వ్యాధులు రాకుండా చూసుకోవచ్చు. అయితే ఈ వ్యాయామాలు చేసేవారు కచ్చితంగా సనైన ఆహారాన్ని తీసుకోవాలి. అప్పుడే శక్తి లభించి ఉత్సాహంగా మరింత ఎక్కువ వ్యాయామం చేస్తారు.

బాదంపప్పు..: వ్యాయామాలు చేసేవారు సరైన ఆహారం తినకపోతే శక్తి లభించదు. దీంతో వ్యాయామంపై ఆసక్తి తగ్గిపోతుంది. కనుక రన్నింగ్ లేదా వాకింగ్ వంటి వ్యాయామాలు చేసేవారు తమ ఆహారం విషయంలోనూ మార్పులు చేసుకోవాల్సి ఉంటుంది. పలు రకాల ఆహారాలను తింటే శక్తి లభించి ఆయా వ్యాయామాలను మరింత ఉత్సాహంగా చేస్తారు. అలాగే కండరాలకు పోషణ క డా లభిస్తుంది. రన్నింగ్, వాకింగ్ చేసేవారు తినదగిన ఆహారాల్లో

## అయితే ఈ ఆహారాలను తినండి..!

బాదంపప్పు మొదటి స్థానంలో ఉంటుందని చెప్పవచ్చు. బాదంపప్పును రోజూ గుప్పెడు మోతాదులో నీటిలో నానబెట్టి వాటిని పొట్టు తీసి తినాలి. ఈ పప్పునురాత్రి నానబెట్టి మరుసటి రోజు ఉదయం తింటే మంచిది. వ్యాయామం చేశాక తింటే కోల్పోయిన శక్తి మళ్లీ వస్తుంది. అలాగే కండరాలు ప్రశాంతంగా మారుతాయి. కండరాల నొప్పులు తగ్గుతా యి. మరుసటి రోజు మరింత ఉత్సాహంగా వ్యాయామం చేస్తారు.

నారింజ పండ్లు..: బాదంపప్పుల్లో యాంటీ ఆక్సిడెంట్లు, విటమిన్ ఇ అధికంగా ఉంటాయి. ఇవి కీళ్ల నొప్పులు రాకుండా చూస్తాయి. కండరాలను ఆరోగ్యంగా ఉంచుతాయి. దీంతో ఎంత వాకింగ్ లేదా రన్నింగ్ చేసినా నొప్పులు అనేవి ఉండవు. బాదంపప్పులో ఉండే ప్రోటీన్లు కండరాలు నిర్మాణం అయ్యేలా చేస్తాయి. దీంతో కండరాల నొప్పుల నుంచి ఉపశమనం లభిస్తుంది. అలాగే బాదంలో ఉండే ఫైబర్ బరువు తగ్గేందుకు సహాయం చేస్తుంది. జంక్ ఫుడ్ తినకుండా చూస్తుంది. ఎక్కువ సేపు ఉన్నా ఆకలి వేయదు. దీని వల్ల జంక్ ఫుడ్ జోలికి వెళ్లరు. ఇలా ఆయా వ్యాయామాలు చేసేవారు బాదంపప్పును తింటే ఎంతో మేలు జరుగుతుంది. అలాగే నారింజ పండ్లను క డా ఆహారంలో భాగం చేసుకోవాలి. రోజూ ఈ పండ్లను తింటున్నా లేదా వీటి జ్యూస్‌ను తాగుతున్నా క డా ఫలితం ఉంటుంది. నారింజ పండ్లలో ఉండే విటమిన్ సి కండరాలకు శక్తిని అందిస్తుంది. దీంతో ఉత్సాహంగా ఉంటారు. చురుగ్గా పనిచేస్తారు. నీరసం, అలసట అనేవి రావు.

చిలగడదుంపలు..: వ్యాయామం చేసేవారు చిలగడదుంపలను క డా తింటుండాలి. వీటిల్లో పొటాషియం, మెగ్నిషియం అధికంగా ఉంటాయి. ఇవి కండరాలను దృఢంగా, ఆరోగ్యంగా ఉంచుతాయి. కండరాల నొప్పులు తగ్గేందుకు సహాయం చేస్తాయి. కాబట్టి వ్యాయామం చేసేవారు ఈ దుంపలను క డా కచ్చితంగా తింటుం డాలి. అలాగే వారంలో కనీసం 2 సార్లు చేపలను తినాలి.


# సినిమా..

## 'నారి నారి నడుమ మురారి' నుంచి ఫస్ట్ సింగిల్ రిలీజ్....



చార్మింగ్ స్టార్ శర్వా నంద్, రామ్ అబ్బరాజు దర్శకత్వంలో నటిస్తున్న హోల్సమ్ ఫ్యామిలీ ఎంటర్టైనర్ 'నారి నారి నడుమ మురారి' జనవరి 14న థియేటర్లలోకి రానుంది. ఇప్పటికే ప్రచార కార్యక్రమాలు జోరుగా సాగుతున్నాయి. ఏకే ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై అడ్వెంచర్స్ ఇంటర్నేషనల్ ప్రై. లిమిటెడ్‌తో కలిసి రామబ్రహ్మం సుంకర నిర్మించిన ఈ చిత్రంలో సంయు, సాక్షి వైద్య కథానాయికలుగా నటిస్తున్నారు. చిత్ర బృందం మ్యూజికల్ ప్రమోషన్స్ ని ప్రారంభించింది. విశాల్ చంద్రశేఖర్ స్వరపరిచిన ఫస్ట్ సింగిల్ 'భల్లే భల్లే' సాంగ్‌ను విడుదల చేశారు. ఇది యంగ్ లవ్ లోని హ్యాపీనెస్ ని ప్రజెంట్ చేస్తోంది. హరిచరణ్ పాడిన, రామజోగయ్య శాస్త్రి రాసిన ఈ పాట విన్న వెంటనే ఆకట్టుకుంటుంది. శర్వా, సాక్షి పాత్రల మధ్య ఉండే కెమిస్ట్రీ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ పాట ఒక విజువల్ ట్రీట్‌లా ఉంది. కేరళలోని పచ్చని ప్రకృతి సౌందర్యం నేపథ్యంలో చిత్రీకరించిన ఈ పాటలోని ఫ్రేమ్‌లు, జంట మధ్య వికసిస్తున్న ప్రేమ అద్భుతంగా చూపించాయి.


## జనవరి 14న విడుదలఅందుకే 'ఉస్తాద్ భగత్‌సింగ్' వదులుకోవాల్సి వచ్చింది





పవన్ కల్యాణ్ హీరోగా దర్శకుడు హరీశ్ శంకర్ తెరకెక్కిస్తున్న చిత్రం 'ఉస్తాద్ భగత్‌సింగ్' (జబబిజీజీట ఃష్ట్రజీణజీబి ాతినిణష్ట్ర). ఈ సినిమాలో సాక్షి వైద్య నటించనున్నట్లు జోరుగా ప్రచారం జరిగింది. షూటింగ్‌లో క డా జాయిన్ అయినట్లు వార్తలు వచ్చాయి. తాజాగా వీటిపై సాక్షి (ాజీఎబష్త్రతి ఎజీతిటఎజీ) ఓ ఇంటర్వ్యూలో స్పందించారు. తనకు ఆఫర్ వచ్చినా కానీ, చేయలేకపోయినట్లు తెలిపారు."ఉస్తాద్ భగత్‌సింగ్'లో కీలకపాత్రలో నాకు అవకాశం వచ్చింది. కానీ, ఆ సమయంలో నా కుటుంబ అత్యవసర పరిస్థితి కారణంగా నేను వేరే ఊరు వెళ్లాల్సి వచ్చింది. అదే సమయంలో మూవీ టీమ్ సభ్యులు ఫోన్ చేసి రేపటి నుంచి షూటింగ్ ప్రారంభిస్తున్నట్లు చెప్పారు. వెళ్లలేని పరిస్థితుల్లో తేదీలు సర్దుబాటుచేయలేక దాన్ని వదులుకున్నాను" అని సాక్షి తెలిపారు. "గతంలో నేను నటించిన కొన్ని సినిమాలు వరుసగా ఫ్లాప్ కావడంతో నన్ను ఆ సినిమానుంచి తీసేశారు అని వార్తలు వచ్చాయి. ప్రేక్షకుల దృష్టికోణంలో అది నిజమేనేమో.. కానీ.. నేను అలాంటివి పట్టించుకోను. నా పని నేను చేసుకుంటూ ముందుకుసాగుతాను.

## బిగ్ షాకిచ్చిన శ్రద్ధాకపూర్.



గత కొద్దికాలంగా ఇండియన్ సినీ ఇండస్ట్రీలో పెళ్లిళ్ల హవా కనిపిస్తోంది. టాలీవుడ్, బాలీవుడ్, కోలీవుడ్ అనే తేడా లేకుండా చాలామంది సెలబ్రిటీలు బ్యాచ్‌లర్ లైఫ్‌కు గుడ్‌బై చెబుతూ కొత్త జీవితాన్ని మొదలుపెడుతున్నారు. కెరీర్‌తో పాటు పర్సనల్ లైఫ్‌క సమాన ప్రాధాన్యం ఇస్తూ, తమ జీవిత భాగస్వామితో సెటిల్ అవ్వాలని భావిస్తున్నారు. కొందరు స్టార్ సెలబ్రిటీలు ముందుగానే తమ పెళ్లి విషయాన్ని అధికారికంగా ప్రకటించి అభిమానులను సర్‌ప్రైజ్ చేస్తుంటే.. మరికొందరు మాత్రం రిలేషన్‌షిప్‌ను సీక్రెట్‌గా ఉంచి, పెళ్లి తర్వాతే విషయం బయటపెడుతున్నారు. ఇంకొందరు సెలబ్రిటీలు మాత్రం ప్రేమ, పెళ్లి విషయాల్లో పూర్తి క్లారిటీ ఇవ్వకుండా.. పార్ట్‌నర్‌తో కలిసి ఈవెంట్స్, ఫంక్షన్లకు హాజరవుతూ ఆసక్తిని పెంచుతున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో అభిమానులు, నెటిజన్లు సోషల్ మీడియాలో అనేక రకాల ఊహాగానాలు చేస్తున్నారు. ప్రస్తుతం ఇదే ట్రెండ్ బాలీవుడ్‌లోనూ కొనసాగుతోంది. తాజాగా, ఓ యంగ్ హీరోయిన్ పెళ్లి చేసుకుంటానని పెట్టిన పోస్ట్ హాట్ టాపిక్‌గా మారింది. బాలీవుడ్ బ్యూటీ శ్రద్ధా కపూర్ గత కొద్ది కాలంగా రచయిత రాహుల్ మోదీతో ప్రేమాయణం నడుపుతోంది. నిత్యం వీరిద్దరు పలు వెకేషన్స్‌కు, డిన్నర్‌కు వెళ్తూ వార్తల్లో నిలుస్తున్నారు.

అయినప్పటికీ తమ రిలేషన్‌షిప్ గురించి మాత్రం అధికారికంగా స్పందించడం లేదు. ఎన్ని వార్తలు వచ్చినప్పటికీ సైలెంట్‌గా తమ పని తాము చేసుకుంటున్నారు. ఈక్రమంలోనే.. ఓ జ్యువెలరీ బ్రాండ్ ప్రమోషన్స్‌లో భాగంగా శ్రద్ధా పెళ్లిపై స్పందించింది. అందులో లవ్ బ్రేకప్ గురించి మాట్లాడింది. ఇక ఈ వీడియోను తన ఇన్‌స్టాగ్రామ్ ద్వారా షేర్ చేసింది. దీంతో అది చూసిన ఓ నెటిజన్.. మీ పెళ్లి సంగతేంటి అని అడగ్గా.. దానికి శ్రద్ధా స్పందిస్తూ.. "నేను క డా పెళ్లి చేసుకుంటాను" అని రిప్లై ఇవ్వడం గమనార్హం.


## ఫన్ యాక్షన్ ఎమోషన్ అన్ని కమర్షియల్ ఎలిమెంట్స్ ఉన్నాయి..

మెగాస్టార్ చిరంజీవి, అనిల్ రావిపూడి 'మన శంకర వర ప్రసాద్ గారు'తో ప్రేక్షకులను అలరించబోతున్నారు. ఇందులో విక్టరీ వెంకటేష్ కీలక పాత్రతో నటిస్తున్నారు. షైన్ స్క్రీన్స్, గోల్డ్ బాక్స్ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌లపై సాహు గారపాటి, సుస్మిత కొణిదెల నిర్మిస్తున్న ఈ చిత్రంలో నయనతార కథానాయికగా నటిస్తోంది. 'మన శంకర వర ప్రసాద్ గారు' సంక్రాంతి కానుకగా ప్రపంచవ్యాప్తంగా జనవరి 12న గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ సందర్భంగా నిర్మాతలు సాహు గారపాటి, సుస్మిత కొణిదెల విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలు పంచుకున్నారు. "ఇది మైల్ స్టోన్ ప్రాజెక్ట్. ఈ ప్రాజెక్ట్ చేయడం ఒగ గౌరవంగా భావిస్తున్నాము. నాన్నగారి కోర్ జానర్ లో చేయడం, అనిల్ గారు ఆ జానర్ ని తీసుకోవడం సూపర్బ్. సాహు గారితో జర్నీ బ్యూటీఫుల్. ఇది చాలా ఎంజాయ్ చేస్తూ చేసిన మైల్ స్టోన్ ప్రాజెక్ట్. ఈ కాంబినేషన్ మళ్ళీ కంటిన్యూ కావాలని కోరుకుంటున్నాను. వెంకటేష్ గారు బిగ్ ఇంపాక్ట్ ఫుల్ క్యారెక్టర్‌లో కనిపిస్తారు. ఆయన వచ్చిన తర్వాత ఫన్ మరింతగా రైజ్ అవుతుంది. చాలా ముఖ్యమైన పాత్ర. చాలా ఎంటర్‌టైన్‌మెంట్ ఉన్న రిచ్ క్యారెక్టర్. చిరంజీవి గారి క్యారెక్టర్ లో ఫన్ యాక్షన్ ఎమోషన్ అన్ని కమర్షియల్ ఎలిమెంట్స్ ఉన్నాయి. వెంకటేష్ గారు చిరంజీవి గారి మధ్య చాలా అద్భుతమైన కామెడీ సీన్స్‌ఉంటాయి. ట్రైలర్ జస్ట్ సాంపిల్ మాత్రమే. ఈ సినిమా సంక్రాంతి విందు అనేది చిన్న మాట.. అద్భుతంగా ఉంటుంది" అన్నారు.



## రష్మీ ఎందుకు ఇంత కఠిన నిర్ణయం తీసుకుంది...!

జబర్దస్త్ హాట్ యాంకర్ రష్మీ గౌతమ్ గురించి తెలుగు ప్రేక్షకులకు ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. అందం, అభినయం ఉన్న ఈ భామ.. హీరోయిన్ మెటీరియల్ అయినా క డా ఛాన్స్ లు మాత్రం దక్కడం లేదు. అయినా క డా అడపాదడపా హీరోయిన్ గా కనిపిస్తూనే ఉంది. జబర్దస్త్ నుంచి వెండితెరకు వచ్చిన అనసూయ.. ప్రస్తుతం ఎంత బిజీగా మారిందో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. కానీ, రష్మీ మాత్రం జబర్దస్త్ ను వదలకుండా యాంకర్ గా కొనసాగుతూనే సినిమాల్లో క డా బిజీగా మారింది. ఇక నిత్యం రష్మీ సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉంటూనే ఉంటుంది. ముఖ్యంగా జంతు ప్రేమికురాలు అయినా రష్మీ.. వాటికి ఏదైనా అయితే మాత్రం అస్సలు తట్టుకోలేదు. వా టిని సంరక్షించాలని కోరుతూ ఉంటుంది. మూగ జీవాలు అంటే ఆమెకు ప్రాణం. అయితే ఈమధ్యనే రష్మీకి సర్జరీ జరిగిన విషయం తెల్సిందే. దానివలన ఆమె కొన్నిరోజులు వృత్తికి దూరమయ్యినట్లు క డాతెలిపింది. అయితే తాజాగా రష్మీ మరో కఠిన నిర్ణయాన్ని తీసుకుంది. వృత్తితో పాటు సోషల్ మీడియాకు క డా ఆమె ఒక నెలరోజులు దూరంగా ఉండనున్నట్లు తెలిపింది. 'హలో అందరికీ నెల రోజుల పాటు అవసరమైన డిజిటల్ డిటాక్స్ తీసుకుంటున్నా ను. వ్యక్తిగతంగా, వృత్తిపరంగా కొన్ని అవరోధాలను ఎదుర్కొం టున్నాను. నేను మీ అందరికీ మాట ఇస్తున్నాను. కచ్చితంగా నేను ధృడంగా తిరిగివస్తాను. నేను నా శక్తిని పునరుద్ధరించుకోవాలి. నన్ను నేను మెరుగుపరుచుకోవాలి. నాకు ఏది కావాలి.. ఎలాంటివి కావాలని నా ఆత్మా పరిశీలన చేసుకోవద్దని సమయం పడుతుంది. అందరూ నేను బలంగా ఉన్నానని అనుకుంటారు. కానీ, నేను క డా చాలా కృంగిపోయాను. వాటన్నింటిని సరిదిద్దుకోవాలి. నేను ఉన్నా లేకున్నా మీ ప్రేమ నాపై ఎల్లప్పుడూ ఉంటుందని ఆశిస్తు న్నాను' అంటూ రాసుకొచ్చింది. అంతేకాకుండా ఏదీశాశ్వతం కాదు. ఈ కాలం గడిచిపోతుంది' అంటూ చెప్పుకొచ్చింది. రష్మీ పోస్ట్ వెనుక ఆంతర్యం ఏంటి.. ? నిజంగానే డీటాక్స్ కోసం ఈ నిర్ణయం తీసుకుందా.. ? లేక వేరే ఏదైనా కారణమా అనేది తెలియాల్సి ఉంది. ఇక ఈ పోస్ట్ చూసిన అభిమానులు ఎందుకు ఇంత కఠిన నిర్ణయం తీసుకున్నావ్ రష్మీ.. అన్ని సెట్ అవుతాయి. జాగ్ర త్తగా ఉండు అంటూ కామెంట్స్ పెడుతున్నారు. కొందరేమో జబర్దస్త్ నుంచి రష్మీ బయటకు వచ్చేసిందని, కొత్త ప్రాజెక్ట్ ఓకే చేయడంతో దానికోసం ప్రిపేర్ అవుతుందని అంటున్నారు. మరి ఇందులో ఏది నిజమో అనేది తెలియాల్సి ఉంది.



## రాంచరణ్ నయా ప్లాన్..!



టాలీవుడ్ స్టార్ యాక్టర్ రాంచరణ్ ప్రస్తుతం బుచ్చిబాబు సాన డైరెక్షన్‌లో పెద్ది సినిమా చేస్తున్నాడని తెలిసిందే. పాన్ ఇండియా రూరల్ స్పోర్ట్స్ డ్రామా నేపథ్యంలో వస్తోన్న ఈ మూవీలో జాన్వీకపూర్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తుండగా.. కన్నడ సూపర్ స్టార్ శివ రాజ్ కుమార్ కీలక పాత్ర పోషిస్తున్నాడు. ఏఆర్ రెహమాన్ మ్యూజిక్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. ఈ మూవీ షూటింగ్ దశలో ఉంది. కాగా పెద్ది సెట్స్‌పై ఉండగానే రాంచరణ్ నయా ప్లాన్‌కు సంబంధించిన న్యూస్ అభిమానుల్లో జోష్ నింపుతోంది. ఇంతకీ విషయమేంటంటే రాంచరణ్ ఇక బ్యాక్ టు బ్యాక్ సినిమాలకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చేలా ప్లాన్ చేసుకున్నాడట. ఇందులో భాగంగానే కేజీఎఫ్, సలార్ డైరెక్టర్ ప్రశాంత్ నీల్ డైరెక్షన్‌లో సినిమా చేసే అవకాశాలున్నాయని వార్తలు హల్ చల్ చేస్తున్నాయి. ఈ ప్రాజెక్ట్ లాంచ్ కంటే ముందు రాంచరణ్ చేతిలో చాలా సమయం ఉండనుండగా.. ఈ టైంలో పలువురు పాపులర్ డైరెక్టర్లతో కథా చర్చలు జరుపాలని నిర్ణయించుకున్నాడని ఫిలింనగర్ సర్కిల్‌లో న్యూస్ ఒకటి టాక్ ఆఫ్ ది టౌన్‌గా మారింది. అన్నీ అనుకున్నట్టు కుదిరితే రాంచరణ్ మరికొన్ని రోజుల్లో తన కొత్త ప్రాజెక్ట్‌పై ప్రకటన క డా చేయబోతున్నాడని జోరుగా టాక్ నడుస్తోంది.

రాంచరణ్ నటిస్తోన్న పెద్ది మార్చి 27న 2026న థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ మూవీ విడుదలకు ముందే కొత్త సినిమా ప్రీ ప్రొడక్షన్ పనులు పూర్తి చేయాలనుకుంటున్నాడట రాంచరణ్. మరి ఇదే నిజమైతే రాంచరణ్ పెద్ది సినిమా అప్‌డేట్స్‌తోపాటు రానున్న రోజుల్లో కొత్త సినిమాలకు సంబంధించిన విషయాలను క డా షేర్ చేసుకోబోతున్నాడన్నమాట. ఇక రాంచరణ్ అభిమానులకు పండగేనన్నమాట. రాంచరణ్ రంగస్థలం తర్వాత సుకుమార్‌తో మరో సినిమాకు ఇప్పటికే గ్రీన్ సిగ్నల్ ఇచ్చాడని తెలిసిందే.

## పవన్ సినిమాలో రాశీ ఖన్నా..



టాలీవుడ్‌లో దశాబ్దకాలంగా తనదైన ముద్ర వేసుకున్న కథానాయిక రాశీ ఖన్నాకు ఎట్టకేలకు పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ సరసన నటించే అవకాశం దక్కించుకుంది. హరీష్ శంకర్ దర్శకత్వంలో పవన్ కళ్యాణ్ కథానాయకుడిగా తెరకెక్కుతున్న ప్రతిష్టాత్మక చిత్రం ఉస్తాద్ భగత్ సింగ్. ఈ సినిమాలో ఇప్పటికే శ్రీలీల కథానాయికగా నటిస్తుండగా.. మరో కథానాయికగా రాశీ ఖన్నా ఎంపికైనట్లు చిత్రబృందం తాజాగా ప్రకటించింది. ఈ సినిమాలో శ్లోక అనే పాత్రలో కనిపించబో తుంది రాశీ. ఈ సందర్భంగా రాశీ ఫొటోను చిత్రయూనిట్ పంచుకుంది. మరో వైపు ఇప్పటికే రాశీ షూటింగ్ సెట్‌లో అడుగు పెట్టి, పవన్ కళ్యాణ్‌తో కలిసి కీలక సన్నివేశాల్లో పాల్గొంటున్నారని సమాచారం. ప్రస్తుతం హైదరాబాద్‌లో ఈ సినిమా చిత్రీకరణ శరవేగంగా జరుగుతోంది. 'గబ్బర్ సింగ్' వంటి బ్లాక్‌బస్టర్ తర్వాత పవన్ కళ్యాణ్-హరీష్ శంకర్ కాంబినేషన్‌లో వస్తున్న సినిమా కావడంతో 'ఉస్తాద్ భగత్ సింగ్'పై భారీ అంచనాలు నెలకొన్నాయి. మైత్రీ మూవీ మేకర్స్ పతాకంపై నవీన్ ఎర్నేనివై. రవి శంకర్ ఈ చిత్రాన్ని సంయుక్తంగా నిర్మిస్తున్నారు.

Published, printed and Owned by Merugu Chandra Mohan Printed at Sahaja publications, H.No. 3-455, Journalist Colony, Dammaiguda, Nagaram, Keesara, Medchal Malkajgiri District, Telangana.
Published from H.No. 3-455, Journalist Colony, Dammaiguda, Nagaram, Keesara, Medchal Malkajgiri District, Telangana. RNI. NO: TELTEL/2023/88215